
ఈనాడు
విశాఖపట్నం
సిటీ ఆదివారం 20 ఆగస్టు 2017 24 పేజీలు

ఈనాడు, విశాఖపట్నం
న్యూస్‌టుడే, తగరపువలస



రాక్షసం

ప్రేమించలేదని యువతిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన యువకుడు

అడ్డొచ్చిన ఆమె తమ్ముడిపైనా దాడి

ప్రాణాలు కోల్పోయిన అక్కా తమ్ముడు

రైలు కింద పడి నిందితుడి ఆత్మహత్య

నిందితుడు హరిసంతోష్ మృతదేహం

రూప (పాత చిత్రం)

అనుమానంతో అంతం చేశాడు....

రూపకు వెంకటేశ్‌తో వివాహం నిశ్చయమైందని సంతోష్ అనుమానపడినట్టున్నాడు. వాస్తవానికి అలాంటిదేమీ జరగలేదు. నిశ్చయతాంబూలాలు కూడా తీసుకోలేదు. రూపను వెంకటేశ్‌కు ఇచ్చి పెళ్లి చేస్తే బాగుంటుందని పెద్దలు అనుకున్నారంతే. సంతోష్ మాత్రం వేరేలా భావించి తనకు దక్కని రూప ఎవరికీ దక్కకూడదన్న ఉద్దేశంతో హత్య చేసినట్లు తెలుస్తోంది. - కైలాష్, రూప మేనమామ

మొన్న పూర్ణామార్కెట్ ప్రాంతంలో భవానీ..
నేడు టి.నగరపాలెంలో రూప...
రాక్షస ప్రేమకు బలైపోయిన అభాగ్యులు..
తెలిసీ తెలియని వయసు...
జీవితమంటే ఏమిటో అర్థం చేసుకోలేని మనసు...
కోరిందల్లా దక్కాల్సిందేనన్న మొండి పంతం..
ఎంతకైనా తెగించే దుందుడుకు రక్తం...
ఏమవుతోంది కుర్రాళ్లకు...

తగరపువలసలోని టి.నగరపాలెంలో శనివారం మధ్యాహ్నం పొట్నూరు రుక్మిణి రూప (18), ఆమె తమ్ముడు ఉపేంద్రపై హరి సంతోష్ అనే యువకుడు పెట్రోలు పోసి నిప్పంటించిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. గత జులై 8న పాతనగరంలోని పండా వీధిలో బూరలి భవాని (18)ని ప్రేమించిన సతీష్‌కుమార్ అనే యువకుడు పాశవికంగా హత్య చేసిన ఘటనను ఇంకా మరువక ముందే తాజా ఉదంతం చోటుచేసుకుంది. రూప ఇంటి నుంచి పారిపోయిన సంతోష్ విజయనగరంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రూప సంఘటన స్థలంలోనే ప్రాణాలు వదిలేయగా.. ఆమె తమ్ముడు ఉపేంద్ర కేజీహెచ్‌లో నరకయాతన అనుభవించి రాత్రి 9 గంటల ప్రాంతంలో మృతి చెందాడు. (సంఘటన ప్రాథమిక సమాచారం ప్రధాన సంచికలో) సంఘటన జరిగిన వెంటనే ఉపేంద్రను తగరపువలసలోని ...మిగతా 7లో

నమ్మలేకపోతున్నాం

హరిసంతోష్ చనిపోయాడన్న విషయాన్ని తాము నమ్మలేకపోతున్నామని అతను అద్దెకుంటున్న ఇంటి యజమానులు చెబుతున్నారు. శుక్రవారం రాత్రి తల్లిదండ్రులతో ఇంట్లోనే ఉన్నాడని పక్కింట్లో అద్దెకుంటున్న వారు చెప్పారు. శనివారం ఉదయం పది గంటలకు ద్విచక్రవాహనంపై బయటికి వెళ్లిపోయాడని చుట్టుపక్కల వాళ్లు చెప్పారు. ఆ తర్వాత ఇలా ఈ సంఘటన గురించి తెలిసిందన్నారు. సంతోష్ తల్లి, తండ్రి ఎక్కడికో వెళ్లిపోయారని వారు చెబుతున్నారు.


విలపిస్తున్న రూప బంధువులు

విహారంలో విషాదం

యారాడ తీరంలో తండ్రి, కొడుకులను మింగేసిన కెరటాలు

తండ్రి మృతదేహం లభ్యం

చిన్నారి కోసం గాలింపు


రాజశేఖర్‌రెడ్డి, శౌర్య (పాతచిత్రాలు)

కూర్మన్నపాలెం, పెదగంట్యాడ, న్యూస్‌టుడే : యారాడ సముద్రతీరంలోకి విహార యాత్రకు వెళ్లిన ఓ కుటుంబంలోని తండ్రి, కొడుకులను కెరటాలు మింగేశాయి. న్యూపోర్టు పోలీసులు, స్థానికులు అందించిన వివరాల మేరకు... విజయవాడకు చెందిన ఎన్.రాజశేఖర్‌రెడ్డికి (34) కూర్మన్నపాలెం దరి శాతవాహననగర్‌కు చెందిన ఉక్కు ఉద్యోగి నాగేశ్వరరెడ్డి కుమార్తె ఝాన్సీతో గతంలోనే వివాహమైంది. వీరికి శౌర్య(4), హర్ష (రెండు నెలలు) కుమారులు ఉన్నారు.

డెన్మార్క్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్న రాజశేఖర్‌రెడ్డి సెలవుపై విజయవాడకు వచ్చారు. అక్కడి నుంచి తన తల్లిదండ్రులతో కలిసి చిన్నారి హర్ష బారసాల కోసం అత్తారింటికి వచ్చారు. శుభకార్యం ముగియడంతో ...మిగతా 7లో


ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్ (వివరాలు 3వ పేజీలో)



ఆరిలోవలో...
రౌడీషీటర్ హత్య
2లో

ఉప్పు కణాలే...
తుప్పు మూలాలు..
మధ్య పేజీల్లో





అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు సన్నాహాలు

అల్పాహారం: ఇడ్లీ, ఉప్మా, పొంగలి - రూ.5 లోపే
మధ్యాహ్న భోజనం: సాంబారు అన్నం- రూ.7.50
పెరుగు అన్నం/పులిహోర -రూ.6.50
రాత్రి భోజనం: రెండు చపాతీలు, శాఖాహారం కూర - రూ.7.50
ఒక మనిషికి మూడు పూటలా క్యాంటీన్ ఆహారం అందించడానికి ప్రభుత్వం భరించేది రూ.40 (అంచనా).

రద్దీగా ఉండే 23 ప్రాంతాల గుర్తింపు

న్యూస్‌టుడే, కార్పొరేషన్

విశాఖ సామాన్యుల నగరం. ఉత్తరాంధ్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ నుంచి ఉపాధి కోసం నగరానికి అధిక సంఖ్యలో వస్తుంటారు. కూలిపనులతో పాటు, చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుని జీవనం సాగిస్తుంటారు. అలాంటి వారికి అతి తక్కువ ధరకు మూడు పూటలా ఆహారాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. నగరంలో 'అన్న ఎన్టీఆర్ క్యాంటీన్ల'ను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై ...మిగతా 7లో



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

పోలీసు కస్టడీకి గణేశ్వరరావు

ఈనాడు, విశాఖపట్నం : ప్రభుత్వ భూముల్ని బంధువులకు, స్నేహితులకు అడ్డగోలుగా రాసిచేందుకు వీలుగా ప్రభుత్వ రికార్డుల్ని తారుమారు చేసిన సర్వేఇన్‌స్పెక్టర్ గణేశ్వరరావును ఆరిలోవ పోలీసులు శనివారం కస్టడీలోకి తీసుకున్నారు. జిల్లాలో ఎక్కడెక్కడ...? ఎంతెంత భూముల్ని..? ఎవరెవరికి ఇవ్వడానికి వీలుగా రికార్డులు తారుమారు చేశారో పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే గణేశ్వరరావు చాలా విషయాల్ని చెప్పకుండా దాట వేస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. గడువులోగా వాస్తవాలన్నీ చెప్పకపోతే పాలిగ్రాఫ్, లైడిటెక్టర్ పరీక్షలకు కోర్టు అనుమతి తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

ఉద్యోగావకాశాలు

WANTED
ONLY FEMALE
❖ TALLY ACCOUNTANT
❖ RECEPTIONIST
❖ COMPUTER OPERATOR
✆ 8247365691

WANTED
Sr. ACCOUNTANT (M) -1 Post
Jr. ACCOUNTANT (M) -1 Post
For a Reputed Real Estate Company, Visakhapatnam.
Call: 9676849999, 9394218373

అర్జెంటుగా కావలెను
ప్రముఖ సెక్యూరిటీ సంస్థ ద్వారా పోర్ట్ ఏరియాలో పనిచేయుటకు క్రింది అభ్యర్థులు కావలెను.
సెక్యూరిటీ గార్డ్స్
10th పాస్, 12 గం॥ డ్యూటీ
జీతం: 13,500/-
PF, ESI సదుపాయం కలదు
Cont: 0891-2566548
gladiator_securitas@yahoo.co.in

WANTED
Urgently required Faculty for
• M.Sc., (Ag)
• ENTOMOLOGY
• HORTICULTURAL
• SOIL SCIENCE
• AGRONOMY
• BIO-CHEMISTRY
99492 63343

WALK IN INTERVIEW
Required for a leading company
* LIGHTING ENGINEERS
* MARKETING EXECUTIVES
* ACCOUNTANT (Male)
Salary best in industry
Experience required.
WALK IN : 21, 22, 23rd Aug 17, 10am to 6pm
Chandra Electricals
18b, Satya Surya Commercial Complex, Dwarakanagar, VSP - 16
Ph - 9848035161, 9393101997, 2710161
chandraelectricals@yahoo.com

WANTED TEACHERS
for a reputed school in GAJUWAKA
TO TEACH * MATHS/SCIENCE (VI to X Class)
* COMPUTER SCIENCE (I to VIII Class)
❖ Graduate/P.G. with B.Ed. in the subject Concerned.
❖ Min. Exp. of 4-5 yrs. with a fluency in English.
❖ Salary commensurate to teaching skills.
Contact Immediately : 9866997868, 9866995020

WANTED
Immediate vacancies for
PIPING & ENGINEERING IN-CHARGES,
Qualification: B.E/B.Tech (Mech)/DME,
PIPE FABRICATORS,
PIPE FITTERS , CNC BENDERS,
& PIPE WELDERS
(in Ti, SS,Copper, Cu-Ni, Aluminum, NAB)
Qualification: ITI in Marine Industry with 2 to 5 Years experience.
Rush your resume to
hr@ultradimensions.com or
M/s. Ultra Dimensions Pvt.Ltd., # 14-1-42, Pragati's Regent, Nowroji Road, Maharanipeta, Visakhapatnam.
Ph.No. 0891-2505441, 2502927
Latest by 22 Aug 17.

WALK-IN-INTERVIEW on 20-08-2017
• ACCOUNTANT: CA/ICWA/1st Class Commerce Post Graduates
• Jr. ACCOUNTANT: 1st Class Commerce Graduates
Having good knowledge in Tally with atleast 2 years experience may WALK-IN between 11AM-2PM along with Resume, Passport Size Photograph, Original Certificates and a set of photocopies in proof of qualification and experience to the address given below
AQJ GROUP OF INSTITUTIONS
D.No.49-55-1A, Vidyuth Nagar, Akkayyapalem, Near Port Stadium, Visakhapatnam - 530 016
Ph.No.0891-2523421, Email: aqj2001@gmail.com

WANTED
వైజాగ్‌లో పనిచేయుటకు మెరైన్ అనుభవంగల
PIPE FITTERS
కావలెను. August 23, 24, తేదీలలో ఆఫీస్ సమయంలో సంప్రదించండి.
Cont:
9248551482

WANTED MEDICAL PROFESSIONALS
❖ REGISTRAR (GYNAEC) MD - 1
❖ REGISTRAR (PAEDIATRICS) MD - 1
❖ REGISTRAR (GENERAL MEDICINE) MD - 1
❖ REGISTRAR (SURGERY) MS - 1
❖ DUTY PEDIATRICIANS - 4
E-Mail: pradhamahrd@gmail.com
Pradhama Hospital
Venkojipalem Visakhapatnam
✆ 8886655670

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఆరిలోవలో రౌడీషీటర్ హత్య



హత్యకు గురైన రౌడీషీటర్

ఆరిలోవ, న్యూస్‌టుడే : ఒకటో వార్డు పరిధిలోని ఆరిలోవ నాలుగో సెక్టరు దుర్గాబజారు ప్రాంతంలో శనివారం రాత్రి 10 గంటల సమయంలో ఓ రౌడీషీటర్ సంపత్‌ను ముగ్గురు వ్యక్తులు వెంటాడి హత్య చేశారు. ఇటీవల అతను ఓ వ్యక్తిపై చేసిన దాడే దీనికి కారణంగా తెలుస్తోంది. వివరాలు ఇలా ఉన్నాయి. సాబె వినయ్‌సంపత్ (32) ఐదేళ్ల క్రితం ఆరిలోవ ప్రాంతంలో జరిగిన ఓ హత్య కేసులో నిందితుడు. ప్రస్తుతం ఇతను గాజువాక ప్రాంతంలో ఉంటున్నాడు. అడపాదడపా వ్యక్తులను బెదిరించడం, డబ్బులు వసూలు చేయటం చేస్తుంటాడు. గాజువాకలో ఉంటున్న వినయ్ నగరంలోకి వచ్చినపుడు ఆరిలోవ ప్రాంతానికి వస్తుంటాడు. అదేవిధంగా శనివారం రాత్రి ఆరిలోవ చివరిబస్టాపు వద్దనున్న మద్యం దుకాణం వద్ద మద్యం తాగుతున్నాడు. 20 రోజుల క్రితం ఆది అనే ఆటోడ్రైవర్‌ను ఇతను కొట్టాడు. వినయ్‌ను మద్యం దుకాణం వద్ద చూసిన ఆది మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి వినయ్‌పై దాడిచేశారు. సుమారు ఒక కిలోమీటరు మేర ఇళ్ల మధ్య నుంచి పరుగులు తీసినా వెంటాడారు. నివాసాల మధ్యలో చేతిలోని బీరు సీసాలతో వినయ్ తలపై కొట్టి చంపేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు ముగ్గురు నిందితులు పోలీసులకు లొంగిపోయినట్లు తెలుస్తోంది. పోలీసులు మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు.

ఇటు పజిల్.. అటు బహుళ అంతస్థుల పార్కింగ్

● వుడా భవన్, గురజాడ క్షేత్రం ప్రాంగణాల్లో ఏర్పాటుకు సన్నాహాలు
● పలు సంస్థల దృశ్యరూప ప్రదర్శన ● నమూనాలపై స్పష్టతకు ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో సమీక్ష

ఈనాడు, విశాఖపట్నం: విశాఖలో బహుళ అంతస్థుల పార్కింగ్ ప్రాంగణాలు.. ఎప్పట్నుంచో జరుగుతున్న ఈ చర్చకు ఒక రూపు వచ్చే రోజులు దగ్గరకొచ్చాయి. పెరుగుతున్న పార్కింగ్ సమస్యకు ఈ చర్యలతో తెరపడనుంది. విశాఖ నగరాభివృద్ధి సంస్థ (వుడా) కార్యాలయంలో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, వుడా వీసీ బసంత్‌కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఆధ్వర్యంలో సుదీర్ఘంగా సమీక్షించారు. వుడా కార్యదర్శి శ్రీనివాస్, చీఫ్ అర్బన్ ప్లానర్ భవానీ శంకర్, పర్యాటకశాఖ ప్రాంతీయ సంచాలకుడు రెడ్డి శ్రీరాములునాయుడు తదితరులు పాల్గొన్నారు. మల్టీ లెవెల్ పార్కింగ్ నమూనాలలోని కీలకాంశాలు క్రోడీకరించి విశాఖలో పలుచోట్ల బహుళ అంతస్థుల వాహన పార్కింగ్ సముదాయ ప్రాంగణాలు ఏర్పాటుచేయాలని భావిస్తున్నారు. త్వరలో దీనిపై స్పష్టమైన నిర్ణయం తీసుకోనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఈ నిర్మాణం చేపట్టాలని.. స్మార్ట్ సిటీలో భాగంగా వీటి నిర్మాణానికి నిధుల కేటాయించాలనే ఆలోచనలోనూ అధికారులున్నారు. సమీక్ష అనంతరం చీఫ్ అర్బన్ ప్లానర్ ఆధర్యంలో స్థల పరిశీలన జరిపి ఏ తరహా నిర్మాణం సాధ్యమనే అంశంపై చర్చించారు.



మల్టీలెవల్ పార్కింగ్ ప్రాంగణంపై సమావేశంలో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, వుడా వీసీ బసంత్‌కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ తదితరులు

పలు సంస్థల ఆసక్తి..

వుడా పిలుపుమేరకు బహుళ అంతస్థుల పార్కింగ్ ప్రాంగణాల నమూనాలతో 10 సంస్థలు ముందుకొచ్చాయి. గోవాకు చెందిన ఎఫెక్టివ్ ఆర్కిటెక్ట్, ప్యారీ పార్కింగ్ సంయుక్తంగా ఓ నమూనాను ప్రదర్శించాయి. బీవీఎస్ ఇంజినీరింగ్ అండ్ ఆటోమేటిక్ సిస్టమ్స్ మేనేజింగ్ పార్టనర్ ఎ.వేణుగోపాల్ నాయుడు కొరియాకు చెందిన హ్యాన్‌కుక్ సంస్థ భాగస్వామ్యంతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. న్యూదిల్లీకి చెందిన ఆర్చ్ అండ్ డిజైన్స్ సంస్థ మరో ప్రదర్శనను ఇచ్చింది. ఏ నమూనాపైనా అధికారులు పూర్తిస్థాయి సంతృప్తిని వ్యక్తం చేయలేదు.

తొలివిడతలో రెండుచోట్ల.. : తొలుత వుడా ఉద్యోగ భవన్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో బహుళ అంతస్థుల పార్కింగ్ ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఆ పక్కనే వుడా బాలల ప్రాంగణం, గురజాడ కళాక్షేత్రానికి మధ్యలోని పార్కింగ్ స్థలంలో పజిల్ స్ట్రక్చర్ తరహాలో పార్కింగ్ ప్రదేశం నిర్మించాలని భావిస్తున్నారు. వుడా ఎదురు ఖాళీ స్థలం 6,540 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. ఇక్కడ జీప్లస్ 5లోగానీ, జీప్లస్ 8 తరహా నిర్మాణంగానీ చేపడితే ఉపయోగంగా ఉంటుందని భావిస్తున్నారు. ఆహ్లాదకరమైన సాగర తీరం కనిపించేలా పై అంతస్థులు వాణిజ్య సముదాయాల కింది వినియోగిస్తూ కింది ఫ్లోర్లు పార్కింగుకు కేటాయించాలనే ఆలోచనలో అధికారులున్నారు. పై అంతస్థుల్లో ఆకట్టుకునే రీతిలో టెర్రస్ గార్డెన్ నిర్మించాలన్న ప్రతిపాదనా ఉంది. గురజాడ కళాక్షేత్రం పక్కనున్న స్థలం 700 చదరపు మీటర్ల స్థలంలో పజిల్ స్ట్రక్చర్ తరహాలో ఐరన్ ఫ్రేమ్‌లతో పార్కింగ్ నిర్మించాలని భావిస్తున్నారు.

రైలు పట్టాలపై మృతశిశువు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: నెలలు నిండకుండానే ఈ లోకంలోకి వచ్చిన ఓ మృతశిశువు రైలు పట్టాలపై పడిఉన్న ఘటన శనివారం ఉదయం విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకుంది. అవయవాలు పూర్తిస్థాయిలో ఏర్పడకుండానే అమ్మపేగుతో సహా పట్టాలపై పడిన ఆ చిట్టి తల్లిని కాకులు పొడుస్తున్న హృదయ విదారక ఘటనను చూసి పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. వివరాల్లోకి వెళ్తే... శనివారం ఉదయం 5.30 గంటలకు గోదావరి ఎక్స్‌ప్రెస్ విశాఖ రైల్వే స్టేషన్‌లోని ఒకటో నెంబర్ ప్లాట్‌ఫామ్‌పైకి వచ్చి ప్రయాణికులను దించిన తర్వాత షెడ్‌లోకి వెళ్లింది. రైలు వెళ్లాక ఉదయం 6 గంటల సమయంలో పట్టాలను శుభ్రం చేసేందుకు కొందరు పారిశుద్ధ్య కార్మికులు ఒకటో నెంబరు ప్లాట్‌ఫామ్‌కు వెళ్లారు. ఇంతలో పట్టాలపై పడిఉన్న ఓ మృత శిశువును కాకులు పొడుస్తున్న దృశ్యాన్ని కొందరు పారిశుద్ధ్య కార్మికులు చూశారు. ఆ దృశ్యాన్ని చూసిన వారు చలించిపోయారు. పెద్దగా కేకలు వేస్తూ.. ఆ కాకుల్ని తరుముతూ ఉండగా చుట్టుపక్కల ప్రయాణికులు కూడా అక్కడకు వెళ్లారు. నెలలు నిండకుండానే పుట్టిన ఆ పసికందు మాంసం ముద్దలా ఉంది. పాపకు సంబంధించిన వారెవరూ అక్కడ కానరాకపోవగంతో పారిశుద్ధ్య కార్మికులు కొద్దిసేపు అక్కడే ఉండి కాపు కాశారు. ఏమి చేయాలో తెలియని స్థితిలో స్టేషన్‌లో చెత్తతో పాటే మున్సపాలిటీ సిబ్బందికి అప్పగించారు. గోదావరి ఎక్స్‌ప్రెస్‌కు ముందే స్టేషన్‌లోకి వచ్చిన వెళ్లిన హావ్‌డా-చెన్నై కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలులోని మరుగుదొడ్డిలో నుంచి మృతశిశువు బయటకు పడి ఉండవచ్చని పలువురు సిబ్బంది అభిప్రాయపడుతున్నారు. ఎవరైనా గర్భిణీ మరుగుదొడ్డి వినియోగించే సమయంలో ఊహించని విధంగా కాన్పు జరిగి, శిశువు పడిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. ఆ హృదయవిదారక దృశ్యాన్ని చూసిన స్టేషన్‌లోని ఇతర ప్రయాణికులు కంటతడి పెట్టుకున్నారు.

ఆన్‌లైన్ మోసం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఫోను కొంటే 20 శాతం రాయితీ వస్తుందని ఓ యాప్ చూసి రూ. 28 వేలు పోగొట్టుకున్నాడో బాధితుడు. వివరాలు ఇలా ఉన్నాయి. సి.బి.ఎం కాంపౌండ్‌లో నివాసముంటున్న ఎం.వేణుగోపాల్ ఈనెల 3న ఓ యాప్ ద్వారా సెల్‌ఫోన్ కొనుగోలు చేయాలని ప్రయత్నించాడు. రూ. 28 వేల సెల్‌ఫోన్‌కు వెంటనే డబ్బు చెల్లిస్తే 20 శాతం రాయితీ ఉంటుందని ఓ యాప్‌లో ఉండటంతో చూసి డబ్బు చెల్లించాడు. నగదు డ్రా అయినట్లు సమాచారం అందినా 15 రోజులయినా చేతికి ఫోను రాలేదు. యాప్‌లోని ఫోన్ నెంబర్లను సంప్రదించినా స్పందన లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు. సి.ఐ బెండి వెంకటరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంత్యక్రియలకు వెళ్లి అనంతలోకాలకు....



పైలా రమణ మృతదేహం

సింధియా, న్యూస్‌టుడే: బంధువు అంత్యక్రియలకు వెళ్లిన వ్యక్తి శ్మశానం ఆవరణలోనే మృతి చెందిన ఘటన శనివారం మధ్యాహ్నం ఏకేసీకాలనీలో చోటు చేసుకుంది. స్థానికులు, వైద్యుల వివరాల మేరకు... కాలనీ నివాసి పైలా సూర్యనారాయణ (65) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన బంధువులు, కుటుంబీకులు గుల్లలపాలెం శ్మశాన వాటికలో మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. ఆ కార్యక్రమానికి మృతుడి సోదరుడి కొడుకు పైలా రమణ (45) కూడా వెళ్లాడు. అంత్యక్రియల అనంతరం ఓ కుర్రాడు అక్కడే ఉన్న నేరేడుచెట్టు ఎక్కి పండ్లను కిందకు విసిరాడు. వాటిని పట్టుకునేందుకు రమణ ప్రయత్నించి వెనక్కి పడిపోయాడు. ఆ తర్వాత అతనిలో కదలిక లేకపోవడంతో బంధువులంతా గుల్లలపాలెం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ETV
వార్తా ప్రపంచంలో ఉజ్వల భవిష్యత్తు
వార్తా ప్రయోక్తగా చక్కని అవకాశం

చక్కని ముఖవర్చస్సు... వినసొంపైన కంఠస్వరం.... స్పష్టమైన ఉచ్ఛారణ..పొరబాట్లు, తడబాట్లు లేకుండా వార్తలు చక్కగా చెప్పగల నేర్పు .... సమకాలీన అంశాలపై సుస్పష్టమైన అవగాహన ఉండి... పట్టభద్రులై.. 30 ఏళ్ల లోపు వయసుంటే.. వార్తా ప్రయోక్తగా ఎదిగేందుకు ఈటీవీ చక్కని అవకాశాన్ని కల్పిస్తోంది. ఎంపికైన వారికి ఉత్తమ శిక్షణ, గౌరవప్రదమైన జీతం ఉంటుంది.



ఆసక్తి కలవారు మీ ఇటీవలి ఫొటో, విద్యార్హత వివరాలతో తేది 21-08-2017 న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య ముఖాముఖికి హాజరు కాగలరు.

ముఖాముఖి జరుగు ప్రదేశం
ఈనాడు ఆఫీస్, D.No. 45-40-42, S-1, 3rd ఫ్లోర్, రత్నమాల రెసిడెన్సీ, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-16.

ముఖాముఖికి హాజరు కాలేనివారు మీ బయోడేటా, ఫొటో జతపరుస్తూ recruitment.etvbharat.com వెబ్‌సైట్‌లోని న్యూస్ కాస్టర్ విభాగంలో అప్‌లోడ్ చేయాలి.

గమనిక: గతంలో ముఖాముఖికి హాజరైన అభ్యర్థులు తిరిగి దరఖాస్తు చేయనవసరం లేదు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

హక్కులు తెలుసుకోండి...

భద్రంగా జీవించండి

✦ కార్మిక చట్టాల అమలు కోసం చర్యలు చేపడుతున్నాం

✦ 'న్యూస్‌టుడే'తో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సూర్యనారాయణ

న్యూస్‌టుడే - అక్కయ్యపాలెం



పనిచేసే చోట కార్మికుడికి కొన్ని హక్కులుంటాయి. అసంఘటిత రంగంలోని శ్రామికులకు కూడా అవి వర్తిస్తాయి. వాటిని తెలుసుకుని, సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉత్తమ జీవితాన్ని పొందవచ్చని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్.సూర్యనారాయణ చెబుతున్నారు. ఆయనతో 'న్యూస్‌టుడే' ప్రత్యేక ముఖాముఖి నిర్వహించింది. కార్మిక చట్టాలు, వారి హక్కులు, ప్రభుత్వం అమలు చేస్తోన్న పలు పథకాల గురించి ఆయన చెప్పిన విషయాలు ఇలా...



జిల్లాలో భవన నిర్మాణ రంగంలో ఇప్పటి వరకూ 1.71 లక్షల మంది, దుకాణాలు, ఫ్యాక్టరీల్లో 1.20 లక్షల మంది కార్మికులు సభ్యత్వ నమోదు చేసుకున్నారు.

✦ సంఘటిత, అసంఘటితరంగ కార్మికులైన చిరు వ్యాపారులు, వ్యవసాయ కూలీలు, స్వయం ఉపాధి పనులు చేసుకుంటున్న వారంతా చంద్రన్న బీమా పథకానికి అర్హులు. ఇప్పటి వరకూ జిల్లాలో 19 లక్షలమంది నమోదయ్యారు. ఇంకా మిగిలి ఉన్నవారికి తొందరలోనే నమోదు చేసుకునే వెసలుబాటు కల్పించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దుకాణాల్లో, సంస్థల్లో పనిచేస్తున్నవారు 52 వేల మంది నమోదు చేసుకున్నారు.

✦ **చంద్రన్న బీమాలో చేరినవారిలో 4,450 మంది చనిపోగా వారి కుటుంబాలకు రూ. 30 వేల చొప్పున రూ. 13.35 కోట్లు అందజేశాం. ప్రమాద మరణాల బీమా కింద 341 మందికి ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున రూ.17.05 కోట్లు అందించారు. మొత్తంగా ఇప్పటి వరకు 4791 మందికి రూ. 30.40 కోట్లు పంపిణీ చేశాం.**

✦ భవననిర్మాణ రంగంలో నమోదు చేసుకున్నవారందరికీ గుర్తింపు కార్డులు అందించాం. ఇప్పుడు నమోదు చేసుకుంటున్నవారికి 15 రోజుల్లోగా కార్డులు పంపిణీ చేస్తాం. ఇది నిరంతర ప్రక్రియ. మీ-సేవా కేంద్రాల్లోనూ నమోదు చేసుకోవచ్చు.

✦ భవన నిర్మాణ కార్మికులకు తొమ్మిది రకాల పథకాలున్నాయి. సహజ మరణాలు, ప్రమాదాలు, వివాహ కానుకలు, కాన్పులు, ఉపకారవేతనాలు తదితరాలు దీనిలో భాగంగా ఉన్నాయి. ఆయా పథకాల కింద గత ఏడాది కాలంలో 2,450 మందికి రూ. 8.83 కోట్లు అందజేశాం. దుకాణాలు, సంస్థల్లో పనిచేస్తున్నవారికి 775 మందికి రూ. 1.05 కోట్లు పంపిణీ చేశాం.

✦ కార్మికులకు తలెత్తే సమస్యలను మూడు వారాల్లో కోర్టు ద్వారా పరిష్కారం జరుగుతోంది. ప్రభుత్వ ప్రకారంగా అయితే రెండు వారాల్లోనే సమస్యలను పరిష్కరించాలి. ఇక్కడ అలా వీలు పడదు. ఇక్కడ పరిష్కారం కానీ కేసుల్ని లేబర్ కోర్టుకు రిఫర్ చేస్తాం.

☛ **ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.6.47 కోట్ల విలువైన క్లెయిమ్‌లను పరిష్కరించాం. ఇంకొన్ని క్లెయిమ్‌ల కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. అవి కూడా లబ్ధిదారుల బ్యాంకుఖాతాలు మనుగడలో లేనివి, బ్యాంకులో కొద్దిపాటి నగదు కూడా లేకపోవడం ఇలా పలు సమస్యల వల్ల ఆలస్యం అవుతోంది.**

✦ దుకాణాలు, సంస్థల్లో పనిచేస్తోన్న కార్మికుల పేర్ల నమోదులో వాటి యజమానులు కాస్త నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. దీన్ని అడ్డుకునేందుకు మేం నిరంతరం తనిఖీలు చేస్తుంటాం. ఇటీవల ఆన్‌లైన్‌లోనూ తనిఖీలు చేయడం ప్రారంభించాం. అధికారి ఒక సంస్థకు నేరుగా వెళ్లి అక్కడ ఎంతమంది పనిచేస్తున్నారు? వారి ఎంతమంది పేర్లు నమోదయ్యాయో తెలుసుకొని ఒకవేళ నమోదు చేయలేనివారికి అక్కడికక్కడే రిజిస్ట్రేషన్లు చేస్తున్నాం. తనిఖీల కోసం ముగ్గురు సహాయ కార్మిక కమిషనర్లు, 16 మంది అసిస్టెంట్ లేబర్ అధికారులను నియమించాం.

✦ **కార్మికులకు వృత్తి పట్ల అవగాహన కలిగి ఉండి కార్మిక చట్టాలను వినియోగించుకునే కనీస పరిజ్ఞానాన్ని పొందాలి. లేదంటే దళారుల వలలో పడి మోసపోవాల్సి వస్తుంది. ఒక సంస్థలో పని చేస్తోన్న కార్మికుల పేర్లు తప్పనిసరిగా ఆ యజమాని నమోదు చేయాలి. దానివల్ల కార్మికుడు లాభ పడతాడు.**

✦ మోటారు రవాణా కార్మికులైన డ్రైవర్లు, క్లీనర్లు రోజుకు 8 గంటలు మించి పనిచేయకూడదు. వారి పేర్లు కూడా కార్మిక శాఖలో నమోదై ఉండాలి. ఇది ఏమేరకు అమలవుతోందో తెలుసుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా జులై 8 ఈ నెల 31వ తేదీ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. దీని కోసం రహదారుల్లో బస్సులు, వ్యాన్లు, ఇలా అన్నింటిని నిలిపి తనిఖీలు చేస్తున్నాం. ఇప్పటి వరకూ 500 తనిఖీలు చేశాం. వాటిలో 350 మంది యజమానులు చట్టాన్ని ఉల్లంఘించినట్లు తేలింది. వారందరికి షోకాజ్ నోటీసులు జారీ చేశాం.

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు

ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్

విశాఖపట్నం: ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు.

ఫీజు : రూ. 9500/-

శిక్షణ కాలం: 3 రోజులు (సెప్టెంబరు 1, 2, 3 తేదీలు)

సమయం: ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు.

శిక్షణ స్థలం : డాల్ఫిన్ హోటల్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం.

● రిజిస్ట్రేషన్లకు చివరి తేదీ ఈ నెల 31.

వివరాలకు **8008500280, 9618775577** నంబరులో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చు.

ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు VSP2 అని స్పేస్ ఇచ్చి మీ పూర్తి పేరు టైప్ చేసి **56263579** కు SMS చేయండి. ఉదా: VSP2 B.SRINIVAS

'విశ్వబ్రాహ్మణులను కించపరిస్తే ఉద్యమాలే'


సమావేశంలో పాల్గొన్న సంఘం ప్రతినిధులు

గాజువాక, న్యూస్‌టుడే: విశ్వబ్రాహ్మణులను కించపరిస్తే రాష్ట్ర స్థాయి ఉద్యమాలు చేపడతామని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగులకొండ ఆశ్లేషాచారి హెచ్చరించారు. శనివారం గాజువాకలో సంఘం రాష్ట్ర కమిటీ ముఖ్య ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఓ ప్రసార మాధ్యమంలో.. దైవాంశ సంభూతుడైన వీరబ్రహ్మంస్వామిని ఏకవచనంతో సంబోధించే విధానం దిగజారుడుతనానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని విశ్వబ్రాహ్మణుల డిమాండ్లు పరిష్కరించాలన్నారు. జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పెదపాటి గోవిందరావు, పోలవరపు అప్పారావు, జగన్నాథరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.


పర్యాటక పడవల ఛార్జీల పెంపు


రుషికొండ బీచ్‌లో టూరిజం పడవ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ బీచ్‌తో పాటు ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలోని సముద్రతీరంలో ఏపీ పర్యాటక స్పీడు, స్కూటర్ పడవల ధరలు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పెంచినట్లు సంబంధిత విభాగం మేనేజర్ వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. స్పీడు బోటుకు రూ. 300 నుంచి రూ. 360కు, స్కూటర్ బోటు రూ. 250 నుంచి రూ. 300కు పెంచారు. ఫిషింగ్ హార్బర్‌లో బోటు షికారు చేసేవారు పిల్లలకు రూ. 70, పెద్దలకు రూ. 90 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

విశాఖ ఇ.ఎన్.టి. ఆసుపత్రిలో ప్రమాదం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: విశాఖలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ సరఫరా చేసే గదిలో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. సకాలంలో గుర్తించి సరఫరా నిలిపివేయటంతో పెద్ద ప్రమాదమే తప్పింది. వివరాలిలా ఉన్నాయి. విశాఖలోని ప్రభుత్వ చెవి, ముక్కు, గొంతు ఆసుపత్రిలో శనివారం శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. సుమారు 12 గంటల సమయంలో ఆక్సిజన్ గదిలో పొగలు రావడం సిబ్బంది గమనించారు. వెంటనే సరఫరా నిలిపివేశారు. అప్పటికే గదంతా పొగలు వ్యాపించాయి. అయితే ఆక్సిజన్ సరఫరా చేసే పైపులు ఓ జంక్షన్ బాక్స్ నుంచి వెళతాయి. ఆ బాక్స్ వద్ద ఉడతలు కొన్ని ప్లాస్టిక్ వస్తువులతో గూడు కట్టాయి. ఆక్సిజన్ సరఫరా సమయంలో ఆ జంక్షన్ బాక్స్ వేడెక్కుతుంటుంది. అక్కడ ఈ ప్లాస్టిక్ వస్తువులుండటంతో అవి కాలి ఈ ప్రమాదం సంభవించిందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ సంఘటనపై కలెక్టర్ ఆరా తీసినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ ఆసుపత్రిలో 72 మంది సిబ్బంది ఉండగా.. కీలకమైన ఆక్షిజన్ రూమ్‌లో పర్యవేక్షణ లేకపోవడం విశేషం.


జంక్షన్ బాక్స్ కనెక్షన్లు చూపిస్తున్న వైద్యాధికారి డాక్టర్ రఘునాథబాబు

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి



విజేతగా నిలిచిన విశాఖ జట్టుకు ట్రోఫీ అందిస్తున్న దృశ్యం

ఉక్కునగరం, న్యూస్‌టుడే: దివ్యాంగ క్రీడాకారులు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సౌత్ ఏసీపీ జె.రామ్మోహన్‌రావు పిలుపునిచ్చారు. ఉక్కు స్టేడియంలో మూడు రోజులుగా జరుగుతున్న నార్త్ జోన్ దివ్యాంగుల క్రికెట్ పోటీల ముగింపు సందర్భంగా శనివారం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి ఎదురైందని నిరుత్సాహం చెందకుండా మళ్లీ ప్రయత్నించాలన్నారు. అందుబాటులో ఉన్న వనరులు సద్వినియోగం చేసుకుంటూ దివ్యాంగులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విశాఖ, తూర్పుగోదావరి జట్లు తలపడ్డాయి. విశాఖ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 184 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్‌కు దిగిన తూర్పుగోదావరి ఆరు వికెట్ల నష్టానికి 121 పరుగులు చేసింది. దీంతో విశాఖ జట్టు విజయం సాధించి మొదటి స్థానం సంపాదించగా.. తూర్పుగోదావరి ద్వితీయ స్థానంలో నిలిచింది. మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా కె. హుసేన్ రాజా(తూర్పుగోదావరి) నిలిచారు. విజేతలకు సౌత్ ఏసీపీ జె.రామ్మోహన్‌రావు, ఉక్కు క్రీడా విభాగం అధికారి ఎం.ఎస్.కుమార్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.చంద్రరావు బహుమతులు అందజేశారు. నార్త్‌జోన్ దివ్యాంగుల క్రికెట్ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.మధుసూదన్ నాయక్, గాజువాక పోలీసు అధికారులు ఎన్.సాయి, పైడపునాయుడు, ఉక్కు క్రీడా విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

clinwin Today Demo 5 pm -7 pm
CLINWIN BIO SOLUTIONS
CLINICAL RESEARCH COURSES
Contact us : 9959036172, 9491374177, 0891 2703541
CR CDM PV SAS
Eligibility: B.Pharm, MSc, MBA
Vinex Building, Dwarakanagar 1st Line, VSP

SITE AT GAJUWAKA FOR
LEASE / RENT
Following sites available for LEASE / RENT. Fully secured with compound wall & Basic Amenities will be provided.
LOCATION: GAJUWAKA, KANITHI - ADJOINING - GANGAVARAM PORT, 120Ft Approach Road, Near NOVAS Apartments. Only 1½ KM away from Gajuwaka Police Junction / MRO office (NH5)
EXTENT: 1) One Bit 6000 Sq. Yds. 2) Second Bit 3200 Sq.Yds. 3) Third Bit 1½ Acres (Beside Sardar Gated Community)
SITE SUITABLE: Open stacking or Closed Godown, CFS Empty container yards, FUNCTIONAL HALLS, Vehicle maintenance yard, New cars parking area, Finance seized vehicle yard, Fabrication yard. Scrap storing godown. Transit Godown for stacking Engineering & Project Equipments, Port users transit godown purpose etc.
Interested Parties may contact following Cell Nos:
83744 46167, 91105 92706, 91009 83701

పెందుర్తి

ప్రాంగణ ఎంపికల్లో 20మంది ప్రతిభ

లంకెలపాలెం(పరవాడ): జీవీఎంసీ 56వ వార్డు పరిధి గొన్నవానిపాలెం గొన్నా విద్యాసంస్థలో శనివారం డ్రీమ్ ఫైండర్ కన్సల్టెన్సీస్ ఆధ్వర్యంలో టెక్ మహీంద్రా కంపెనీలో కొలువులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కళాశాల కార్యదర్శి జి.బి.నాయుడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీటెక్, ఎంబీఏ విద్యార్థులకు డ్రీమ్ ఫైండర్ కన్సల్టెన్సీస్ ప్రతినిధి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో తొలుత రాతపరీక్ష, బృంద చర్చ, ఇంటర్వ్యూ నిర్వహించారు. మొత్తం 20 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ ఎం.వి.కె. శ్రీనివాసరావు తెలిపారు.

వైద్య శిబిరానికి స్పందన

పెందుర్తి, న్యూస్‌టుడే: చింతలగ్రహారం గ్రామంలో సాయిహెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. తగరపువలస ప్రాంతానికి చెందిన అనిల్ నీరుకొండ ఆసుపత్రి వైద్యులు పాల్గొని సుమారు 450 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. లోపాలు గుర్తించిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదే విధంగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ ఆరోగ్య సమస్యలు, క్యాటరాక్ట్ లోపాలు గుర్తించిన 40 మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సాయి హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు దాడి శ్రీను, సభ్యులు మద్దాల శ్రీను, ఆళ్ల తాతారావు, అన్నవరం, దాడి పైడికోట, దాడి అర్జునరావు, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలికి మందులు అందజేస్తున్న నిర్వాహకులు

రూ.10 లక్షలు పోశారు.. బురద నింపారు..

సబ్బవరం మండలంలోని అసకపల్లి నుంచి లంకెలపాలెం వెళ్లే రహదారి నరకానికి నకలుగా మారింది. భారీ వాహనాల రాకపోకలతో ఈ మార్గంలో అడుగడుగునా భారీ గుంతలు పడ్డాయి. వాస్తవానికి భారీ వాహనాలు సింగిల్ రోడ్డు మీదుగా వెళ్లడానికి అనుమతుల్లేవు. కాని కొత్తవలస నుంచి లంకెలపాలెం సమీపంలోని ఓ కంపెనీకి బొగ్గు సరఫరా చేసే లారీలు టన్నుల కొద్దీ లోడు వేసుకుని లంకెలపాలెం మార్గంలో వెళ్తుండటంతో రహదారి పూర్తిగా ధ్వంసమైంది. వేసవిలో దుమ్ము లేచి పరిసర గ్రామాలైన అసకపల్లి, గణపతినగరం, ఎరుకునాయుడుపాలెం, పైడివాడ అగ్రహారం ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు వర్షాకాలంలో రోడ్డు అంతా బురదగా మారి అడుగు వేయలేని పరిస్థితి.

– న్యూస్‌టుడే, సబ్బవరం



గ్రావెల్‌కు బదులు మట్టి.. రోడ్డంతా చిత్తడి

అడుగుకో గుంత.. నడిచి వెళ్లడమూ కష్టమే

లంకెలపాలెం రహదారి దుస్థితి ఇదీ..

పైడివాడ అగ్రహారం వద్ద రహదారి బురద మయం

భారీ వాహనాలకు అడ్డుకట్ట ఏదీ?

గతంలో ఎన్‌హెచ్- 16 జాతీయ రహదారి మీదుగా భారీ వాహనాలు విజయనగరం వైపు రాకపోకలు సాగించేవి. విశాఖలో జన రద్దీ పెరగడం, ఎక్కడికక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ ఉండటం కారణంగా ఆలస్యమవుతోందని నిత్యం 200 నుంచి 300 వరకు భారీ వాహనాలు లంకెలపాలెం నుంచి సబ్బవరం మీదుగా విజయనగరం వెళ్తున్నాయి. లంకెలపాలెం రహదారి పొడవు సుమారు 18 కిమీ ఉంటుంది. పరవాడ మండలంలో గండివానిపాలెం వరకు రెండు వరుసలుగా రహదారిని విస్తరించారు. ఇంకా సుమారు 16కి.మీ. విస్తరించటానికి ప్రస్తుత ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి రూ. 10కోట్లతో ప్రతిపాదన పంపారు. ఈ ప్రతిపాదన పంపి సుమారు మూడేళ్లు కావస్తోంది. ఇటీవల టెండరు కూడా పూర్తయిందని తెలిపారు. ఎందుకు పనులు చేపట్టలేదో అర్థం కావడంలేదని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

అడుగు పెట్టాలంటే భయమే..

ఇటీవల అసకపల్లి నుంచి లంకెలపాలెం వరకు రహదారికి తాత్కాలిక మరమ్మతుల కోసం రూ. 10 లక్షలు మంజూరు చేశారు. రోడ్డుపై గుంతలు పూడ్చడం, మార్జిన్‌ను గ్రావెల్‌తో నింపడానికి ఈ నిధులు వెచ్చించాల్సి ఉంది. గుత్తేదారుడు ఈ పని చేయడంలో జాప్యం చేస్తున్నారు. ఈ నిధులు మంజూరై సుమారు 3 నెలలు కావస్తోంది. ఇప్పటి వరకు గ్రావెల్ వేయలేదు. గుంతల్లో గ్రావెల్‌కు బదులు మట్టి నింపడంతో వర్షానికి రోడ్డంతా బురదమయంగా మారిపోయింది. రహదారి మీద అడుగు పెట్టాలంటే భయమేస్తోంది.



అసకపల్లి వద్ద రోడ్డుపై పడిన గుంత

రోడ్డు మీదకు రాలేకపోతున్నాం



ఈ రోడ్డు మీద నడిచి వెళ్లడం పూర్తిగా మానుకున్నాం. ఎక్కడికి వెళ్లాలన్నా ఆటో లేక బస్సు ఎక్కుతున్నాం. కనీసం బస్సు ఎక్కడానికి కూడా రోడ్డు మీదకు రాలేకపోతున్నాం. పైడివాడ అగ్రహారంలో బురదలో నుంచి బస్సు ఎక్కి లంకెలపాలెంలో కాళ్లు కడుక్కోవాల్సిన పరిస్థితి నెలకుంది.

– బొబ్బరి చంద్రశేఖర్, పైడివాడ అగ్రహారం



లంకెలపాలెం రోడ్డు మీదుగా వెళ్తున్న భారీ వాహనం

అభివృద్ధి చేస్తామని మూడేళ్లుగా చెబుతున్నారు..



ఈ రహదారి విస్తరణకు రూ. 8 కోట్లు మంజూరయ్యాయని మూడేళ్లుగా చెబుతున్నారు. ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. ఈ రహదారిని ఆనుకుని ఉన్న గ్రామాల్లో పుట్టడమే దురదృష్టంగా భావిస్తున్నాం. ఎండాకాలంలో ధూళి రేగి ఇంట్లో ఉండలేకపోతున్నాం. వర్షాకాలంలో అడుగు నేలపై పెట్టలేకపోతున్నాం

–నందవరపు గోవిందరాజు

రోడ్డు పక్కన మట్టి కుప్పలు పోశారు



తాత్కాలిక మరమ్మతుల కోసం రోడ్డు పక్కన మట్టికుప్పలు పోశారు. రెండు నెలలుగా కొన్ని చోట్ల మట్టిని చదును చేయలేదు. వర్షానికి బురదగా మారింది. ఈ రోడ్డు మీద రాత్రిపూట వెళ్తే ఏమవుతుందో తెలియక ఆందోళన చెందుతున్నాం. నేతలు, అధికారులు పరిస్థితిని అర్థం చేసుకుని పనులు వేగవంతం చేయాలి.

–పెచ్చెట్టి గౌరీశంకర్

నూతన భవనంలోకి పెందుర్తి ఆంధ్రాబ్యాంకు శాఖ

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తిలోని ఆంధ్రాబ్యాంకు శాఖను నూతన భవనంలోకి మార్పు చేశారు. స్థానిక మహిళా సమాఖ్య భవనంలోకి మార్చిన బ్యాంకును శనివారం ఆంధ్రాబ్యాంకు ఈడీ ఎస్‌కే కల్రా, డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి శ్రీనివాస్, ఆంధ్రాబ్యాంకు సర్కిల్ జనరల్ మేనేజర్ శ్యామల ఘోష్ రాయ్, డీజీఎం ఇ.కోటిరెడ్డి రిబ్బను కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈడీ కల్రా పెందుర్తి శాఖ నుంచి రూ. 1.70లక్షల రుణాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో శాఖ మేనేజర్ జి.అప్పారావు, సిబ్బంది లావణ్య, రెడ్డి, శ్రీనివాసరావు, నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగిస్తున్న ఆంధ్రాబ్యాంకు ఈడీ ఎస్‌కే కల్రా, తదితరులు

మంగమ్మ సన్నిధిలో నేడు అన్నసమారాధన

చినముషిడివాడ (పెందుర్తి): శ్రావణ మాసం ముగింపు ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం సప్తగిరినగర్‌లోని అలిమేలు మంగాదేవి అమ్మవారి ఆలయంలో భారీ అన్నసమారాధన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. కార్యక్రమానికి భక్తులంతా హాజరుకావాలని కోరారు. అన్నదాన కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం ఆలయంలో లడ్డూల తయారీలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత అమ్మవారికి అర్చకులు పూజలు నిర్వహించారు.



అలిమేలు మంగమ్మ ఆలయంలో లడ్డూలు సిద్ధం చేస్తున్న భక్తులు

ప్రశాంతినగర్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

వేపగుంట: దోమలు వృద్ధి చెందడానికి కారణమైన ప్రధాన కాలువలను శుభ్రం చేయించడంపై పారిశుద్ధ్య విభాగ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రశాంతి నగర్‌లోని పెద్ద కాలువలో శనివారం గ్యాంగ్‌వర్కు చేయించి పూడిక తొలగించారు. ప్రజారోగ్యవిభాగ వైద్యాధికారిణి కె.వి.జ్యోతి ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టరు లాజరస్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

ఎస్సీలకు రాయితీపై కోళ్ల పెంపకం యూనిట్లు

సబ్బవరం: జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం సబ్బవరం మండలం అమృతపురంలో పశు గర్భకోశ వ్యాధుల ఉచిత చికిత్సా శిబిరం ఏర్పాటైంది. సబ్బవరం పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో 14200 పశువులు ఉన్నాయన్నారు. నెల రోజుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసే కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు. ఎస్సీలకు రాయితీలపై 110 కోళ్ల పెంపకం యూనిట్లు మంజూరు చేస్తామన్నారు. ఒక్కో యూనిట్‌లో 45 కోళ్లు ఉంటాయన్నారు. మొదటి విడతలో 20 కోళ్లు, రెండో విడతలో 25 కోళ్లు ఇస్తామన్నారు. వీటిని మూయడానికి రూ.1500 విలువైన కోళ్ల గూడును ఉచితంగా ఇస్తామన్నారు. కోడి ఖరీదు రూ. 58కాగా రైతు కేవలం రూ.18 చెల్లిస్తే చాలని వివరించారు.



రైతులకు మినరల్ మిక్చర్ పొట్లాలను అందిస్తున్న ఉపసంచాలకులు శ్రీనివాసరావు

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పెందుర్తిలోని ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. స్థానిక లయోలా వృద్ధాశ్రమంలోని వృద్ధుల సక్షమంలో కేకును కోశారు. వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఆర్‌సీ మోహన్, తోటకూర లక్ష్మణరావు, కర్రి రమణ, నీలకంఠం, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం మాస పత్రికలు కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 96522 26521, 97012 98019, 80085 35323

ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి 1800-425-8888 ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, శుభస్వీకరణ
లాంటి సమాచారం మీ సంబంధీకులందరికీ తక్కువ సమయంలో తెలపాలంటే
తక్కువ ఖర్చుతో ప్రకటన కోసం
ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా
వివరాల కోసం ఈ నెంబరుకు ఫోన్ చేయండి.
Cell: 80081 77913

పెందుర్తి సినిమాలు

లక్ష్మీకాంత్ స్క్రీన్ 1: **జయ జానకి నాయక**
స్క్రీన్ 2: **ఆనందోబ్రహ్మ**

పెందుర్తి

గోపాలపట్నం సినిమాలు

నరసింహ(3డి): **జయ జానకి నాయక**
శ్రీనరసింహ: **ప్రతిక్షణం**
సుకన్య: **రాజు నేనే మంత్రి**
సౌజన్య: **ఫిదా,** శంకర: **లై**
సత్యం: **ఆనందోబ్రహ్మ**
మౌర్య: **జయ జానకి నాయక**

గాజువాక సినిమాలు

కన్య: **ఆనందోబ్రహ్మ, శ్రీకన్య:** ఫిదా, **శ్రీకన్య హెవెన్:** దర్శకుడు, లక్ష్మీకాంత్: **నేనేరాజు నేనే మంత్రి,** లక్ష్మి: **నేనే రాజు నేనే మంత్రి,** విశేష్ : **వాసుకి,** మినీ మోహినీ: **ప్రతిక్షణం** మోహినీ (35ఎంఎం): **లై,** మోహినీ (70ఎంఎం) : **జయ జానకి నాయక**

వట్టిపోయిన ఎర్రకోనాం

- గెడ్డల ఆక్రమణలతో చుక్క నీరురాని వైనం
- పట్టించుకోని రెవెన్యూ, నీటిపారుదలశాఖ



పొదలతో నిండిపోయిన ఎర్ర కోనాం చెరువు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మరిడిమాంబ ఆలయ సమీపంలోని ఎర్రకోనాం చెరువు పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఇది 4 ఎకరాల్లో విస్తరించి ఉంది. 10ఏళ్ల క్రితం వరకు ఎర్ర కోనాం లోకి కొండ ప్రాంతం నుంచి గెడ్డల ద్వారా వర్షపు నీరు వచ్చి చేరేది. ఈ నీటితో చెరువు ఆయకట్టు రైతులు వరి, ఉద్యాన పంటలు సాగు చేసేవారు. గ్రామానికి కోనాం ఎగువున ఉండడంతో గ్రామంలోని బోర్లలో నీరు పుష్కలంగా ఉండేది. వేసవికాలం ప్రారంభమైనా ఇళ్లలోని బోర్ల నుంచి నీరు వచ్చేది. అయితే కొంతకాలంగా కొండ నుంచి వచ్చే వాగులు ఆక్రమణలకు గురయ్యాయి. లేవుట్‌ల అభివృద్ధితో పలువురు కోనాంకు వర్షపు నీటిని తెచ్చే గెడ్డలను కప్పివేయడంతో పాటు పొదలు పెరిగిపోవడంతో గత 8ఏళ్లుగా చుక్క నీరు రావడం లేదు. ఏడాది పొడవునా చెరువు వట్టిపోయి దర్శనమిస్తోంది. గ్రామస్థులు చెరువు దుస్థితిని చూసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోనాంలోకి నీరురాకపోవడంతో గ్రామంలోని బోర్లు వేసవికాలం వచ్చే సరికి కోతకు గురవుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి ఎర్రకోనాంలోకి నీరువచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కాలువల్లేక నిలిచిపోతున్న మురుగు

న్యూస్‌టుడే - వేపగుంట

ముందుకు పారని మురుగు



★ పద్మావతినగర్‌లో వీఎల్ఎన్ రెసిడెన్సీ ముందు వర్షం పడితే నీరు పోయేందుకు కాలువలు లేవు. ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోతోంది. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.
- శ్రీనివాసరావు, పద్మావతినగర్

★ 69వ వార్డు సాయి దుర్గానగర్‌లో సీసాల కంపెనీ వద్ద కాలువల్లో వ్యర్థాలు నిలిచిపోయి తీవ్ర దుర్గంధం వెలువడుతోంది. అక్కడే పిచ్చిమొక్కలు మొలవడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నాం.
- రాఘవరావు, సాయిదుర్గానగర్



సమాధానం: పద్మావతినగర్‌లో కాలువల నిర్మాణానికి ఇంజినీరింగ్ విభాగానికి లేఖ రాశాం. నిధులు విడదలయ్యే వరకు తాత్కాలిక చర్యలు తీసుకుంటాం. సాయి దుర్గానగర్‌లో పిచ్చి మొక్కలను తొలగిస్తాం. సీసాల కంపెనీ వల్ల అసౌకర్యాన్ని గుర్తించి తగు చర్యలు తీసుకుంటాం.
- కె.వి.జ్యోతి, ప్రజారోగ్యవిభాగ అధికారిణి, జోన్-6.

ప్రమాదకరంగా స్తంభం




★ 69వ వార్డు కృష్ణానగర్‌లోని ఓ వీధిలో విద్యుత్ స్తంభం విరిగిపోయి ఉంది. దాన్ని తొలగించాలని కొన్ని రోజులుగా విద్యుత్‌శాఖాధికారులను కోరగా ఇటీవల స్తంభం పక్కనే గొయ్యిని తవ్వారు. వారం రోజులు అవుతున్నా ఇప్పటివరకు కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయలేదు. ఒక పక్క స్తంభం, మరోపక్క గొయ్యితో ఆందోళన చెందుతున్నాం. *- కిశోర్‌కుమార్, కృష్ణానగర్*

సమాధానం: వర్షాలు పడుతున్న నేపథ్యంలో విద్యుత్తు స్తంభాన్ని మార్చడానికి వీలుకాలేదు. త్వరలో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయిస్తాం.
- సురేశ్, ఏపీఈపీడీసీఎల్ ఏఈ.

మీ ప్రాంతంలోని పారిశుద్ధ్యం, రహదారి, వీధి దీపాలు, మురుగు, తదితర సమస్యలపై చిత్రాలను పంపాల్సిన వాట్సాప్ నెంబర్లు

పెందుర్తి, వేపగుంట 90598 98721
సబ్బవరం 80085 74807
పరవాడ 99890 07614

కాల్వలో అడ్డగా పైపులైను



★ కృష్ణానగర్‌లోని హోమియోపతి ఆసుపత్రి వద్ద గెడ్డలో మంచినీటి పైపులైను కల్వర్టు కింద అడ్డంగా ఉంది. పైప్రాంతాల నుంచి వచ్చే చెత్తాచెదారం అక్కడే నిలిచిపోయి పల్లపు ప్రాంతాలను ముంచేస్తోంది.
- శ్రీనివాసరావు, కృష్ణానగర్

సమాధానం: త్వరలో మీ ప్రాంతంలోని పైపులైనును పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. *- సత్యనారాయణ, మంచినీటి విభాగ ఏఈ, జోన్-6*



స్పందనకు వందనం

ఎట్టకేలకు బోరుకు మరమ్మతులు

★ 70వ వార్డు లక్ష్మీపురంలోని ఓ వీధిలో కొంత కాలంగా మంచినీటి బోరు పని చేయకపోవడంతో తాము పడుతున్న అవస్థలను స్థానికులు 'ఈనాడు' వాట్సాప్‌నకు తెలిపారు. దీనిపై ఈనెల 12న 'ఈనాడుమినీ'లో మూలకు చేరిన 'మంచినీటిబోరు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి మంచినీటి విభాగ ఏఈ సత్యనారాయణ స్పందించి వెంటనే బోరును బాగు చేయించారు. దీనిపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బోరుకు విద్యుత్తు మోటారు ఏర్పాటు

'ఈనాడు' కథనానికి స్పందన

పరవాడ: పరవాడ మండలం నాయుడు పాలెంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఇక్కడి మంచి నీటి పథకానికి చెందిన పైపులైన్, చెరువు తవ్వకం పనుల్లో దెబ్బతినడంతో గత కొద్ది రోజులుగా స్థానికులు తాగునీటికి ఇక్కట్లు పడుతున్నారు. దీనిపై 'నాయుడు పాలెంలో తాగునీటి కష్టాలు' శీర్షికతో ఈనెల 15న 'ఈనాడు మినీ'లో కథనం వచ్చింది. దీనికి పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించారు. నెలరోజుల క్రితం తవ్వించిన బోరులో నూతన విద్యుత్తు మోటారును ఏర్పాటు చేశారు. బోరు నుంచి ట్యాంకుకు నీటిని పంప్ చేయించి కుళాయిల ద్వారా సరఫరా చేశారు. అయితే కుళాయిల నుంచి నీరు అరకొరగా వస్తోందని, 5హెచ్‌పీ సామర్థ్యం గల మోటారును ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తీరుతాయని స్థానికులు చెబుతున్నారు.



బోరుకు మోటారు ఏర్పాటు చేసిన దృశ్యం

కాల్వలు, గ్రావెల్‌రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదన

సబ్బవరం: సబ్బవరం మండల ప్రధాన కేంద్రంలోని మురుగు ప్రాంతాలను సర్పంచి ధనిమిరెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శి డి.రఘునాథబాబు శనివారం సందర్శించారు. సబ్బవరం శ్రీదుర్గాంబ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆవరణలో నిర్మిస్తున్న రెండు సినిమా హాళ్ల కోసం మట్టి వేయడం వల్ల రోడ్డు బురదగా మారిందని సర్పంచి అన్నారు. ఇక్కడి ఒక హోటల్ నిర్వాహకులు వృథా నీటిని రోడ్డుమీదికి వదిలేయడంతో ఈ ప్రాంతమంతా మురుగుమయమై దుర్వాసన వస్తోందని పేర్కొన్నారు. దీన్ని నివారించాలంటే మురుగు కాలువ ఏర్పాటు చేయడంతో పాటు, గ్రావెల్‌రోడ్డు వేసేందుకు ప్రతిపాదన చేయాలని కార్యదర్శిని దేశించారు. వారం పదిరోజుల్లో సుమారు రూ. 2లక్షలతో ఈ రహదారిని గ్రావెల్ రోడ్డుగా మార్చనున్నట్లు సర్పంచి శ్రీనివాసరావు తెలిపారు.



మురుగు ప్రాంతాలను సందర్శిస్తున్న శ్రీనివాసరావు

రైతుబజారులో కూరగాయల ధరలు

పెందుర్తి రైతుబజారులో శనివారం నాటి కూరగాయల ధరలు కింది విధంగా ఉన్నాయి. ఆదివారం కూడా ఇవే ధరలు కొనసాగుతాయని రైతుబజార్ ఎస్టేట్ అధికారి కృష్ణమూర్తి తెలిపారు. అల్లం రూ. 48, ఆనపకాయ కిలో రూ. 12, ఆగాకర (దేశవాళీ) కిలో రూ. 90, (హైబ్రిడ్) కిలో రూ. 34, బీన్స్ కిలో రూ. 42, గ్రీన్‌పీస్ కిలో రూ. 64, అరటికాయలు (చిన్నవి) ఒకటీ రూ. 5, (పెద్దవి) రూ. 7, బీట్‌రూట్ రూ. 24, బెండ రూ. 26, బరబాటీ రూ. 32, బీరకాయ రూ. 20, వంగ రూ. 26 (నలుపు) రూ. 26 (తెలుపు), క్యారెట్ రూ. 26, క్యాబేజీ రూ. 18, క్యాలీఫ్లవర్ రూ. 26, చామ రూ. 26, క్యాప్సికం రూ. 40, దేవుడు చిక్కుడు రూ. 54, గోరు చిక్కుడు రూ. 24, దొండకాయలు రూ. 26, దోసకాయలు రూ. 18, మిర్చి (తెల్లవి) రూ. 28, (నల్లవి) 40, బజ్జీ మిర్చి రూ. 52, కాకర రూ. 20, కీరదోస రూ. 20, ఉల్లిపాయలు రూ. 28 (పాతవి), కర్నూల్ - రూ. 26, టమోటా రూ. 50, బంగాళదుంపలు రూ. 11, పొటాల్స్ రూ. 34, కర్రపెండలం రూ. 20, ములక్కాడలు రూ. 34, చిలగడ దుంపలు రూ. 22, వెల్లుల్లి రూ. 45 (చిన్నవి), 55 (పెద్దవి), కంద రూ. 26, నిమ్మకాయలు రూ. 30, కరివేపాకు రూ. 35, ముల్లంగి రూ. 18

నవోదయ ఎంట్రన్స్
సైనిక్ స్కూల్ కోచింగ్
❖ Day బ్యాచ్, హాస్టల్ వసతి కలదు.
❖ SC, ST, Rural వారికి ఫీజు రాయితీ.
బాసర IIT ACADEMY
BC Road, గాజువాక, VSP. Ph: 7013367964

హోమియోపతి
ఆస్తమా, ఎలర్జీ, సైనుసైటీస్, కిడ్నీలో రాళ్లు, చర్మ వ్యాధులు, కీళ్ళవాతం, థైరాయిడ్, స్త్రీల ఋతు సమస్యలు మొదలగు వ్యాధులకు అంతర్జాతీయ హోమియో వైద్యం మన పెందుర్తిలో ప్రతి బుధవారం ఉ॥ 9.30 నుండి మ॥ 1.30 వరకు
డా॥ రాజా శ్రీకాంత్
M.D.(Homoeo) M.Sc.,(Psychology)
9848247737

WANTED
★ PRIMARY TEACHERS to teach for I to V Classes.
★ English fluency is must.
Walk-in on 21/8/17 (10 AM to 4 PM)
LITTLE FLOWERS E.M. SCHOOL
VSP Road, PENDURTHI.
Cell: 9885419218

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు
జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా స్వచ్ఛ భారత్ అవార్డు అందుకున్న శ్రీమతి బండారు మాధవీలత గార్కి శుభాకాంక్షలు



శ్రీమతి బండారు మాధవీలత గారు సర్పంచ్, వెన్నెలపాలెం
బండారు సతీష్ గ్రామ పార్టీ అధ్యక్షులు వెన్నెలపాలెం
పైల రధాలసన్యాశిరావు MPTC, వెన్నెలపాలెం

Happy Birthday



మా గారాలపట్టి, మా ముద్దుల చిన్నారి, మా బుజ్జి మేనకోడలు చి॥ మధుమితకాంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు.
మీ... మేనమామ: పిళ్ళా అశ్విన్‌కుమార్ మరియు కుటుంబ సభ్యులు
చి॥ మధుమితకాంత్

ది కాకినాడ కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకు లి. నెం. సి.750 కాకినాడ

స్థిరాస్థి వేలము ప్రకటన


విశాఖ జిల్లా, విశాఖపట్టణం గోపాలపట్నం నివాసులు శ్రీ బెల్లాన నీలకంఠం S/o నారాయణరావుగారి నుంచి రావలసిన బాకీ వసూలు నిమిత్తం, సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు, కాకినాడ వారి ఆదేశానుసారము (CEP No 173/2016-2017) Dt. 22-7-2017 పై బాకీదారునకు చెందిన Door No. 4-148, పోలీస్‌స్టేషన్ రోడ్డులో గల బిల్డింగ్ ది. 23-8-2017, మధ్యాహ్నం గం॥ 12.00 లకు గాజువాక బ్రాంచిలోని బ్యాంకు కార్యాలయంలో బహిరంగ వేలములో అమ్మబడును.

షరతులు:- 1. వేలంపాటలో పాల్గొనువారు రూ. 10,000/- ధరావత్తు చెల్లించవలెను.
2. వేలంపాట ఖాయపరచిన వెంటనే, వేలంపాట సొమ్ములో 15% జమచేయవలెను

ఇట్లు:- **K. సూరయ్య,**
అసిస్టెంట్ రిజిస్ట్రార్ /సేల్ ఆఫీసరు
ది కాకినాడ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు
తేది: 22-7-2017
స్థలం: కాకినాడ
Ph: 0891 -2532833 Bank Cell: 8008577180

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



సామాజిక బాధ్యత ఇదేనా..!

పరిశ్రమల ఏర్పడితే తమకు ఉద్యోగాలు వస్తాయని భావించారు. ప్రాణానికి ప్రాణమైన భూములను ఇచ్చేశారు. నిర్వాసితులుగా మారి ఇతర ప్రాంతాలకు తరలివచ్చారు. ఇప్పటికి పుష్కర కాలం గడిచిపోయింది, నాడు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలు రాలేదు. ఫలితంగా ఉపాధి లేక నిర్వాసితులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. మరో పక్క నిర్వాసిత గ్రామాలను అభివృద్ధి చేయాలనే బాధ్యతను కూడా పరిశ్రమలు మరిచిపోయాయి. దీంతో అటు భూములు లేక, ఇటు చేసేందుకు పనుల్లేక, అభివృద్ధికి దూరంగా స్థానికులు పడుతున్న పాట్లు అన్నీఇన్నీ కావు.. ఇదీ.. ఫార్మాసిటీ నిర్వాసితుల దీనగాథ..

పరవాడ, న్యూస్‌టుడే

పరవాడ ఫార్మాసిటీ 2004లో సుమారు 2400 ఎకరాల్లో ఏర్పాటైంది. లేమర్తి, ఈదులపాక, ఏదూరివానిపాలెం, పొన్నూరు అగ్రహారం, పానకాలయ్యపేట, కొత్తపాలెం, జగన్నాథపురం తదితర గ్రామాల ప్రజలు ఇళ్లు, భూములు కోల్పోయారు. అగనంపూడి, పరవాడ దరి ఫార్మాసిటీ పునరావాసకాలనీలను ఏర్పాటు చేసి వారిని అక్కడికి తరలించారు. వీటికి తోడు తానాం, తాడి, బొద్దపువానిపాలెం, పరవాడ గ్రామాల ప్రజలు భూములు పోయి ఉపాధి లేక విలవిల్లాడుతున్నారు. మొత్తం 4 వేల మంది నిర్వాసితులుగా మారారు.

✦ ఫార్మాసిటీలో ప్రస్తుతం 80 పరిశ్రమలు ఔషధ ఉత్పత్తులను ప్రారంభించాయి. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం వచ్చిన లాభాల్లో పరిశ్రమల యాజమాన్యాలు 2శాతం సీఎస్ఆర్(సామాజిక బాధ్యత కార్యక్రమం)లో భాగంగా నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేయాలి. అయితే ఫార్మాసిటీలో కేవలం 11 పరిశ్రమలు మాత్రమే సీఎస్ఆర్‌లో అభివృద్ధి పనులు, సేవలు చేపడుతున్నాయి. ఇందులో లారస్ ల్యాబ్స్, లుపిన్ ఫార్మా అధిక మొత్తంలో అభివృద్ధి పనులు, సేవలు చేపడుతూ ప్రశంసలు అందుకుంటున్నాయి. మిగతా 69 పరిశ్రమలు సీఎస్ఆర్‌లో పాలు పంచుకోవడం లేదు. అవి కూడా పాలుపంచుకుంటే గ్రామాలు ఆదర్శంగా తయారవుతాయని స్థానికులు చెబుతున్నారు.

ఫార్మాసిటీలో సీఎస్ఆర్ అమలు చేసేవి 11 సంస్థలే

పట్టించుకోని మిగతా 69 సంస్థలు

లారస్ ల్యాబ్స్, లుపిన్ ఫార్మా ముందంజ

✦ లుపిన్‌ఫార్మా 2015 జులైలో ఏర్పడింది. గత రెండేళ్ల కాలంలో రూ.80 లక్షలు సీఎస్ఆర్ కింద వ్యయం చేసింది.

✦ **వెన్నెలపాలెం, పి.భోనంగి, భరణికం గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న 400 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున రూ. 20 లక్షల నగదు ప్రోత్సాహం అందించింది.**

✦ ఫార్మా ఎస్ఈజెడ్ కూడలి, కూర్మన్నపాలెం, వడ్లపూడిలో రూ.8.50లక్షలు వెచ్చించి మూడు బస్‌షెల్టర్లు నిర్మించింది.

✦ **లంకెలపాలెం జడ్పీపాఠశాలలో రూ.8 లక్షలు వెచ్చించి మరుగుదొడ్లతో పాటు ఆట పరికరాలను అందించింది.**

✦ లేమర్తి ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకుని రూ. 20లక్షలతో అన్ని వసతులు కల్పించి కార్పొరేట్ పాఠశాల స్థాయిలో తీర్చిదిద్దింది.

✦ లేమర్తిలో 150మంది నిర్వాసిత మహిళలకు కుట్టులో శిక్షణ ఇవ్వడంతోపాటు శిక్షణ పూర్తి చేసుకున్న వారికి 50శాతం రాయితీపై కుట్టు యంత్రాలను అందించింది.

లుపిన్ ఫార్మా వ్యయం రూ.80 లక్షలు

✦ గత రెండేళ్లుగా పరవాడ, తానాం, భరణికం గ్రామాలకు చెందిన 250 మంది రైతులకు ఖరీఫ్‌లో వరి విత్తనాలతోపాటు ఉద్యాన విత్తనాలను 50శాతం రాయితీపై ఇస్తోంది.

లారస్ ల్యాబ్స్ రూ.7.15కోట్ల వ్యయం

✦ లారస్ ల్యాబ్స్ ఫార్మా పరిశ్రమ 2006లో ఏర్పాటైంది. సీఎస్ఆర్‌లో భాగంగా ఇప్పటి వరకు రూ.7.15 కోట్లు వెచ్చించి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. వాటిల్లో కొన్ని ఇలా..

✦ పరవాడ వారపుసంతలో రూ. 35 లక్షలు వెచ్చించి 120 దుకాణాలతో కూడిన మార్కెట్‌యార్డును నిర్మించింది..

✦ గత నాలుగేళ్లుగా నిర్వాసిత గ్రామాల్లోని విద్యార్థులను నగరంలోని గీతం కళాశాలలో 5ఏళ్ల ఇంటిగ్రేటెడ్ బీఎస్సీ, ఎంఎస్సీ కోర్సును చదివిస్తోంది. ఏటా 50మంది చొప్పున దీనికి ఎంపిక చేస్తున్నారు. ప్రస్తుతం 200 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఏడాదికి ఒక్కో విద్యార్థిపై రూ.50వేల ఫీజు, రూ. 50 వేల ఉపకారవేతనం చొప్పున రూ.లక్ష ఖర్చు చేస్తోంది.

✦ రాంబిల్లి దరి దిబ్బపాలెంలో రూ.10లక్షలు వెచ్చించి ఆర్వోప్లాంట్ నిర్మించింది. ఇప్పటి వరకు సుమారు 20వేల మొక్కలు నాటింది.

✦ గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న ఒక్కొక్కరికి రూ. 5వేల చొప్పున మొత్తం రూ.10లక్షలను ప్రోత్సాహం కింద అందించింది.

✦ నగర పోలీసులకు రూ.25 లక్షలు వెచ్చించి జీపీఎస్‌తో అనుసంధానం చేసిన 25 పల్సర్ ద్విచక్రవాహనాలను అందజేసింది.

✦ **మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఆటోనగర్‌లోని అక్షయపాత్ర ఫౌండేషన్‌కు రూ. 10.50లక్షల ఖరీదైన మొబైల్ వ్యాన్‌ను వితరణగా ఇచ్చింది.**



పరవాడ వారపు సంతలో లారస్ ల్యాబ్స్ నిర్మించిన దుకాణ సముదాయం

సీఎస్ఆర్ నిబంధనలు ఇలా..

ఏప్రిల్ 01, 2014 నుంచి అమల్లోకి వచ్చిన భారత కంపెనీల చట్టం 2013(కంపెనీయాక్ట్) సెక్షన్ 135 షెడ్యూల్ 7 ప్రకారం కార్పొరేట్ కంపెనీలు సామాజిక బాధ్యత కింద తమ నికర లాభాల్లో 2శాతం మొత్తాన్ని కంపెనీ స్థాపితమైన సమీప గ్రామాల్లో అభివృద్ధికి ఖర్చు చేయాలి. గడిచిన మూడు ఆర్థిక సంవత్సరాల్లో ఆదాయం రూ.5కోట్లకు పైగా ఉంటే తప్పనిసరిగా సీఎస్ఆర్‌ను అమలు చేయాలి.

మిగతా 69 పరిశ్రమలకు బాధ్యత లేదా...

పరిశ్రమలకు భూములిస్తే ఉపాధి ఇవ్వకుండా మోసం చేశారని, కనీసం గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించకపోవడం దారుణమని నిర్వాసితులు అంటున్నారు. ఏడాది క్రితం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్ని ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశమై సీఎస్ఆర్‌లో భాగంగా నిర్వాసిత గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. అయినా 69 పరిశ్రమల యాజమాన్యాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మరో 9 పరిశ్రమలు ఇలా..

ఫార్మాజెల్ రూ.50 లక్షలు, అరబిందో రూ.12 లక్షలు, మహీధర్ కెమికల్స్ రూ.15 లక్షలు, మైలాన్ లేబొరేటరీస్ రూ.10 లక్షలు, విష్ణు కెమికల్స్ రూ.5 లక్షలు, విజయశ్రీఫార్మా రూ. 5 లక్షలు, వేగేశ్న ఫార్మా రూ.5 లక్షలు, ఇసాయి ఫార్మా రూ. 6 లక్షలు, గ్రాన్యుల్ ఫార్మా రూ.10 లక్షలు సీఎస్ఆర్ కింద వ్యయం చేశాయి.

సింహాద్రి ఎన్టీపీసీ భేష్..

సింహాద్రి ఎన్టీపీసీ 3383 ఎకరాల్లో ఏర్పాటైంది. 2001లో విద్యుదుత్పత్తిని ప్రారంభించింది. అప్పటి నుంచి సీఎస్ఆర్‌లో భాగంగా కోట్లాది రూపాయలు వెచ్చించింది. 2011-12లో రూ.1.14 కోట్లు, 2012-13లో 1.28 కోట్లు, 2013-14లో 1.55 కోట్లు, 2014-15లో 7.38 కోట్లు, 2015-16లో రూ.5.78 కోట్లు, 2016-17లో రూ.1.60కోట్లను నిర్వాసిత, పరిసర గ్రామాల్లో అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఖర్చు చేసింది.



లేమర్తి పాఠశాలలో లుపిన్‌ఫార్మా ఏర్పాటు చేసిన ఆట పరికరాలు

స్పందించని వారిపై చర్యలు

సీఎస్ఆర్‌లో భాగంగా నిర్వాసిత గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు సేవా కార్యక్రమాలు చేపట్టడానికి ఫార్మా యాజమాన్యాలు ముందుకు రావాలి. 80 పరిశ్రమల్లో 11 మాత్రమే సీఎస్ఆర్‌లో పాలుపంచుకుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం యాజమాన్యాలు తమ లాభాల్లో 2శాతం నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి కేటాయించాల్సి ఉంది. గతంలో యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి సీఎస్ఆర్‌ను అమలు చేయాలని ఆదేశించినా 69 పరిశ్రమలు పాల్గొనకుండా తప్పించుకుంటున్నాయి. అవి సీఎస్ఆర్ కార్యక్రమాలు చేపట్టకుండా తప్పుడు లెక్కలు చూపిస్తున్నాయి. ఇకనైనా సీఎస్ఆర్‌లో పాల్గొని గ్రామాల అభివృద్ధికి చేయూత ఇవ్వకపోతే ఆయా పరిశ్రమల వివరాలను కలెక్టర్‌కు అందజేసి చర్యలు తీసుకునేలా చేస్తాం.

– బండారు సత్యనారాయణమూర్తి, పెందుర్తి, ఎమ్మెల్యే

'క్రిమినల్ కేసులు నమోదు చేయెద్దు!'

కలెక్టర్, జేసీలకు ఏపీఆర్ఎస్ఏ వినతి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: భూదస్త్రాల మాయం, ట్యాంపరింగ్ వ్యవహారాలపై విచారణ చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సిఫార్సులకు లోబడి రెవెన్యూ ఉద్యోగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయవద్దని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సేవల సంఘం (ఏపీఆర్ఎస్ఏ) డిమాండ్ చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ జాక్ అమరావతి రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు శనివారం నగరానికి వచ్చారు. రెవెన్యూ సంఘం కార్యాలయంలో ఏపీఆర్ఎస్ఏ జిల్లా కార్యవర్గ సభ్యులతో సమావేశమయ్యారు. సిట్ దర్యాప్తు నేపథ్యంలో రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం బొప్పరాజు ఆధ్వర్యంలో సంఘం జిల్లా నాయకులు సంయుక్త కలెక్టర్ జి.సృజన, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌లను కలిసి తమ ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లారు. రెవెన్యూ అధికారులు జారీ చేసే పట్టాదార్ పాసు పుస్తకాలు, సెటిల్‌మెంట్ రికార్డులు, ఇనాం ఆర్డర్లపై రెవెన్యూ చట్టాల ప్రకారం అప్పీలు చేసుకొనే అవకాశం ఉందని వారు గుర్తు చేశారు. ఈ కారణంగా రెవెన్యూ ఉద్యోగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయవద్దని, తప్పుచేసిన వారిపై శాఖాపరమైన విచారణ జరిపి చర్యలను తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

బొప్పరాజుకు సత్కారం: కారుణ్య నియామకాల్లో అర్హతలను సడలిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసేందుకు కృషి చేసిన ఏపీజాక్ (అమరావతి) రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లును ఏపీఆర్ఎస్ఏ, ఏపీ జాక్ జిల్లా కమిటీ నాయకులు ఘనంగా సత్కరించారు. కలెక్టరేట్ ఆవరణలో ఉన్న రెవెన్యూ అతిథి గృహ సమావేశమందిరంలో బొప్పరాజును గజమాల, శాలువాతో సత్కరించి అభినందించారు. 10 లక్షల మంది ఉద్యోగులకు మేలు చేకూరే విధంగా జీవోను ముఖ్యమంత్రి జారీ చేశారన్నారు. కార్యక్రమంలో ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి బి.ప్రకాశరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.వి.ఎల్.గంగాధరరావు, చంద్రశేఖర్, రమణ, వర్మ, ఏపీ జాక్ విశాఖ జిల్లా ఛైర్మన్ ఎస్.నాగేశ్వరరెడ్డి, డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

కమిషనరేట్‌కి రెండు కొత్త వాహనాలు

పూర్ణామార్కెట్: నగర పోలీసు కమిషనర్ కార్యాలయానికి మరో రెండు కొత్త వాహనాలను కేటాయించారు. ఈ ఏడాది మార్చి 30న 11 వాహనాలను మంజూరు చేసిన ప్రభుత్వం మరో రెండు కొత్త వాహనాలను కమిషనరేట్‌కి పంపింది. వాటిని మూడో పట్టణ పోలీసు స్టేషన్‌కి, ఎయిర్‌పోర్ట్ జోన్ పోలీసు స్టేషన్‌కి కేటాయించారు.



నగర రహదారులపై తిరుగుతున్న కొత్త పోలీసు వాహనం

తెదేపా లీగల్, బీసీ సెల్ కార్యవర్గాల ఖరారు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా ఉన్న బీసీ సెల్, లీగల్ సెల్ కార్యవర్గాలను ఖరారు చేసినట్లు పార్టీ నగర అధ్యక్షుడు వాసుపల్లి గణేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సెల్ నగర విభాగ అధ్యక్ష, కార్యదర్శులుగా పోతిన వెంకటరావు, మొల్లి ముత్యాలు, లీగల్ సెల్ విభాగ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.వి.రమణ, ఎస్.సతీష్‌కుమార్, ఎస్సీ సెల్ విభాగ ప్రధాన కార్యదర్శిగా పాసలపూడి జయరాజ్(జాన్)ను నియమించామన్నారు. ఈ రెండు కమిటీల ఏర్పాటుతో అన్ని అనుబంధ కమిటీల ఏర్పాటు పూర్తయిందన్నారు. త్వరలోనే ప్రమాణ స్వీకార కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సెప్టెంబరు 3 నుంచి 60 రోజుల పాటు జరగనున్న 'ఇంటింటా తెదేపా' కార్యక్రమంలో అనుబంధ విభాగాల కార్యకర్తలు, కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రాక్షసం

(మొదటి పేజీ తరువాయి) ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి కేజీహెచ్‌కు తరలించారు. కూడా తండ్రి సూరిబాబు కూడా వచ్చారు. కొద్దిసేపు కేజీహెచ్‌లో ఉన్న అనంతరం పోలీసులు కబురు పంపారని తిరిగి తగరపువలస వెళ్లారు. 80 శాతానికి పైగా శరీరం కాలిపోవటంతో ఉపేంద్ర ఆ బాధను తట్టుకోలేకపోయాడు. క్యాజువాలిటీలో ప్రాథమిక వైద్యం అందించిన తరువాత అతడిని కాలిన గాయాల వార్డుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఉపేంద్ర మృత్యువాతపడ్డారు. చనిపోయేముందు వరకు ఉపేంద్ర నరకం అనుభవించాడు. నిందితుడు హరిసంతోష్ తనపై కూడా పెట్రోలు పోయడం, అయినప్పటికీ తన సోదరి రూపను రక్షించడానికి ప్రయత్నించినపుడు అతని కళ్లు బాగా దెబ్బతిన్నాయి. చూపు కోల్పోయాడు. కాళ్లూ, శరీరంలోని పలుచోట్ల చర్మం మొత్తం ఊడొచ్చేసింది. దీంతో ఆసుపత్రికి తీసుకొచ్చిన అనంతరం చాలాసేపు బాధతో మూలుగులు పెట్టి అనంతరం స్పృహ కోల్పోయాడు. అంతకు కొద్దిసేపటి ముందే మేజిస్ట్రేటుకు మరణ వాంగ్మూలం ఇచ్చాడు. కన్న కూతురు, కుమారుడు మృత్యువాత పడడంతో తండ్రి సూరిబాబు కన్నీరుమున్నీరుగా విలపించారు.


విలపిస్తున్న నానమ్మ


సంతోష్ తండ్రి వెంకటరమణ


సంతోశ్ నివాసం ఉంటున్న ఇల్లు

తాతయ్య, నాన్నమ్మే తల్లిదండ్రులు

న్యూస్‌టుడే, తగరపువలస: చిన్నప్పుడే తల్లిదండ్రులు విడిపోయారు. తల్లి ఏమైందో తెలీదు. తండ్రి మరో వివాహం చేసుకుని స్వగ్రామంలోనే వేరు కాపురం ఉంటున్నాడు. రూప, ఆమె తమ్ముడు ఉపేంద్రలకు కన్నవారి లేని లోటును తెలియకుండా అపురూపంగా పెంచారు తాతయ్య, నాన్నమ్మ ఎల్లయ్య, అప్పచ్చమ్మ. తమ కొడుకు, కోడలు దూరంగా ఉన్నా మనవల్ని చిన్ననాటి నుంచే అల్లారుముద్దుగా పెంచారు ఆ వృద్ధ దంపతులు. ఉన్న కాస్త పొలం చూసుకుంటూ పిల్లలను చదివించారు. ప్రస్తుతం తగరపువలస బాసర కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతోంది. ఉపేంద్ర తాటితూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదవుతున్నాడు. తాతా, నాన్నమ్మ, పిన్ని, చిన్నాన్న (తండ్రి తమ్ముడు)తో కలిసి తగరపువలస దగ్గరున్న టి.నగరపాలెం కొత్తూరులో ఉంటున్నారు. రూప చలాకీగా ఉంటుందని, అందరితో కలిసి మెలసి ఉంటుందని చెబుతున్నారు. కళాశాలకు వెళ్లడం రావడం తప్ప వేరే వ్యాపకాలు ఈ అమ్మాయికి ఉండవని గ్రామస్థులు అంటున్నారు. గత మూడు నెలలుగా కళాశాలకు వెళ్లడం లేదని కుటుంబసభ్యులు చెబుతున్నారు.


రూప తండ్రి సూరిబాబు


రూప ఇంటి వద్ద పోలీసులు

విహారంలో విషాదం

(మొదటి పేజీ తరువాయి) శనివారం సాయంత్రం యారాడ సాగరతీరానికి విహార యాత్రకు వెళ్లారు. పెద్ద కుమారుడు శౌర్య (4) సాగరతీరంలో ఆడుకుంటుండగా బలమైన కెరటం లాక్కెళ్లిపోతుండడాన్ని గమనించిన రాజశేఖర్ రెడ్డి కాపాడేందుకు ముందుకు దూసుకెళ్లారు. ఆ కెరటం ధాటికి తండ్రీకొడుకులిద్దరూ సముద్రంలోకి వెళ్లిపోయారు. అప్రమత్తమైన స్థానికులు వారిని రక్షించేందుకు తాళ్లు వేయడంతో రాజశేఖర్‌రెడ్డి వాటిని పట్టుకుని కొన ఊపిరితో బయటకు వచ్చి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆయన్ను గాజువాకలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందారని ధ్రువీకరించారు. శౌర్య ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఝాన్సీ తన చిన్న కుమారుడితో ఇంట్లో ఉండిపోయింది. ఈ సమాచారాన్ని ఆమెకు తెలియకుండా బంధువులు గోప్యంగా ఉంచుతున్నారు. ఝాన్సీ తండ్రి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు న్యూపోర్టు పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ సోమశేఖర్ కేసును దర్యాప్తు చేస్తున్నారు.


విషాదంలో కుటుంబ సభ్యులు

అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు సన్నాహాలు

(మొదటి పేజీ తరువాయి) వారం క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశానికి జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ హాజరయ్యారు. అనంతరం నగరంలోని 23 ప్రాంతాల్లో అన్న ఎన్టీఆర్ క్యాంటీన్ల ఏర్పాటుకు స్థల పరిశీలన చేయాలని అధికారులకు కమిషనర్ ఆదేశాలిచ్చారు. జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం, జోనల్ కమిషనర్లు, పట్టణ సామాజికాభివృద్ధి విభాగం బృందాలుగా ఏర్పడి నగరంలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించింది. నగరంలోని నియోజకవర్గాలవారీగా శాసనసభ్యులను కలిసిన బృందం వారి సూచనల ప్రకారం మొత్తం 23 ప్రాంతాలను గుర్తించారు.


అన్న క్యాంటీన్‌లో భోజనం అందిస్తున్న దశ్యం

అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలు ఎంపిక...

నగరంలోని ఆరు జోన్లు, భీమిలి, అనకాపల్లిలో జనసమ్మర్థం అధికంగా ఉండే ప్రాంతాలను అధికారులు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో క్యాంటీన్లు ఏర్పాటు చేసి, పేద, మధ్యతరగతి ప్రజలకు సబ్సిడీపై ఆహారాన్ని అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. క్యాంటీన్ల ఏర్పాటు చేయడానికి త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నారు.

గతంలో ప్రయత్నించినా...

2013, 2014 సంవత్సరాలలో అప్పటి కమిషనర్లు నగరంలో సబ్సిడీ క్యాంటీన్లను ఏర్పాటు చేయడానికి ప్రయత్నించారు. తమిళనాడులో నడుస్తోన్న అమ్మ క్యాంటీన్ల పరిశీలనకు అప్పటి కమిషనర్ ఎంవీ సత్యనారాయణ, ప్రధాన వైద్యాధికారి, ఇతర అధికారులు వెళ్లారు. అక్కడ అమలు జరుగుతోన్న క్యాంటీన్లను పరిశీలించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన మంత్రి కూడా తమిళనాడు క్యాంటీన్లను పరిశీలించారు. క్యాంటీన్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆదేశాలిస్తుందన్న సమయంలో సమైక్యాంధ్ర ఉద్యమం, రాష్ట్ర విభజన ప్రక్రియ ప్రారంభం కావడంతో ప్రతిపాదనలు మరుగున పడ్డాయి. తిరిగి మళ్లీ క్యాంటీన్ల ఏర్పాటు తెరపైకి రావడంతో నగర ప్రజలకు ఎంతో మేలు జరుగనున్నది. ముఖ్యంగా వస్తు సేవల పన్ను అమలు చేసిన తరువాత ఆహారపదార్థాల ధరలు విపరీతంగా పెరిగాయి. అల్పాహారం, భోజనం ధరలను ఒక్కసారిగా వ్యాపారులు పెంచేశారు. ముడి సరకుపై పన్ను రద్దు చేసినప్పటికీ, ఆహార పదార్థాల అమ్మకాలపై ధరలు విపరీతంగా పెంచేశారు. ప్రస్తుతం నగరంలో ఏర్పాటు చేయనున్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్లతో సామాన్యులకు ఎంతో వెసులుబాటు కలిగే అవకాశం ఉంది.

DIRECT ONE SITTING
10th class, Inter, B.Ed, M.B.A, (Through Entrance Exam) B.Com, B.Sc, M.A, M.Com, (Discontinue) VSP- 16.
✆ 7032836573

LEASE/RENT/SALE
Hotel Management Institute in Heart of Vizianagaram Town for Lease / Rent. 5000 Sft. with all infrastructure is Ready to occupy & Run. Interested parties Please Contact
Cell : 98482 93044, 9848192748 9441519845

మీ అమ్మాయికి / అబ్బాయికి పెళ్లి సంబంధం కావాలా?
www.sweethomemarriage.com
9849072372, 0891-2739003

ఎర్రమట్టి కలదు
మా దగ్గర అధిక మొత్తంలో కంటకాపల్లి, కొత్తవలస దగ్గర ఎర్రమట్టి కలదు. కావలసిన వారు సంప్రదించండి
ఫోన్ : 9705192986, 9493548308

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
సంపత్ వినాయక్ రోడ్ నందు మొదటి అంతస్తులో (ఎయిర్‌టెల్ ఆఫీస్ పైన) ఉన్న మా యొక్క NRI బ్రాంచిని అదే ప్రాంతం మరియు వి.ఐ.పి. రోడ్ నందు క్రింది ఫ్లోర్‌కు మార్చుటకు అనుగుణంగా ఉన్న 2500-3000 చ॥అడుగుల విస్తీర్ణం కలిగిన భవనం అద్దెకు కావలెను. ఆసక్తిగలవారు క్రింది అడ్రస్‌లో 7 రోజులలోగా సంప్రదించగలరు.
అసిస్టెంట్ జనరల్ మేనేజర్, రీజియన్-1 సెంట్రల్, పరిపాలనా కార్యాలయం, బాలజీనగర్, విశాఖపట్నం-03

ఏ.పి. మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
డివిజన్: విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థ)
సి.డి.ఎస్ 1వ అంతస్తు, ఇ.ఎన్.టి. ఆసుపత్రి ఎదురుగా, గవర్నమెంట్ మెంటల్ ఆసుపత్రి ఆవరణలో, విశాఖపట్నం -17, ఫోన్ ఫ్యాక్స్: 0891-2550893
సంక్షిప్త టెండర్ ప్రకటన NIT No: 13/APMSIDC/EE-VSP/DB/17-18, తేది: 19-08-2017
పనుల సంఖ్య: 5 (ఐదు మాత్రమే), అంచనా మొత్తం: 23.70 లక్షలు (సుమారుగా)
13-1 to 13-3 బిడ్ల అప్‌లోడ్ ఆఖరి తేదీ, సమయం: 26-08-2017న సా॥ 5.30 గం॥ వరకు
13-4, 13-5 బిడ్ల అప్‌లోడ్ ఆఖరి తేదీ, సమయం: 04-09-2017న మ॥ 1.00 గం॥ వరకు
పనుల వివరముల కొరకు వెబ్‌సైట్: www.apeprocurement.gov.in లో చూడవలయును
కార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయం, ఎ.పి.యం.ఎస్.ఐ.డి.సి. డివిజన్, విశాఖపట్నం

ఇండియన్ బ్యాంక్ సీతమ్మధార బ్రాంచి, విశాఖపట్నం, ఫోన్ నెం.0891-2723300
APPENDIX - IV (రూల్-8(1)) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)
ఇందుమూలముగా, ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 లతో చదువుకొనవలసిన సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొంటూ సదరు తేది.03-04-2017 నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో తెలిపిన బకాయి తేది.31-03-2017 నాటికి రూ.4,32,37,977.35పై (అక్షరాలా నాలుగు కోట్ల ముప్పై రెండు లక్షల ముప్పై ఏడు వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా తిరిగి చెల్లించమని ఋణగ్రహీతలు : (1) మెస్సర్స్ పవన్ కార్గో ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సభాపతి కృష్ణమోహన్ రాజ్ మరియు డైరెక్టర్ శ్రీమతి సభాపతి పద్మశ్రీ మరియు హామీదారులు : శ్రీ సభాపతి కృష్ణ మోహన్ రాజ్ మరియు శ్రీమతి సభాపతి పద్మశ్రీ గార్లను కోరుతూ తేది.03-04-2017న డిమాండ్ నోటీసును & తదుపరి సవరణ నోటీసును తేది.05-06-2017న జారీ చేయడమైనది.
ఋణగ్రహీత సదరు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ యొక్క రూల్ 8 & 9 తో చదువుకొనవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి లభించిన అధికారాలను వినియోగించుకుంటూ బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని తేది.16-08-2017న దిగువ సంతకందారు స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.
ముఖ్యంగా ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి యిందుమూలంగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవి అయినా రూ.3,53,90,114.35పై (అక్షరాలా మూడు కోట్ల యాభై మూడు లక్షల తొంభై వేల నూట పద్నాలుగు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే) మరియు తేది.16.08.2017 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార బ్రాంచి, విశాఖపట్నం వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.
స్థిరాస్తి వివరములు
1) శ్రీమతి సభాపతి పద్మశ్రీ గారికి చెందిన ఆస్తి - విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మద్దిలపాలెం గ్రామం, టి.ఎస్.నెం.2/పిలోని ప్లాటు నెం.27లో డి.నెం.55-43-44/1, అసెస్‌మెంట్ నెం.44500/477తో గల 500 చ.గ. లేదా 418.86 చ.మీ. విస్తీర్ణం స్థలం దీనితో ఆర్‌సిసి గృహం ఆస్తి హద్దులు : తూర్పు: ప్లాటు నెం.28 డా॥ బి. కైలాసరావు గారికి చెందినది, దక్షిణం : 33అ॥ వెడల్పు రోడ్డు, పడమర : ప్లాటు నెం.26 డా॥ సత్యవోలు లక్ష్మి గారికి చెందినది, ఉత్తరం : ప్లాట్ నెం.19 డా॥ జిఎస్ఎన్ రాజు గారికి చెందినది.
2) శ్రీమతి సభాపతి పద్మశ్రీ గారికి చెందిన ఆస్తి - విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మద్దిలపాలెం గ్రామంలో భాగం అయిన సర్వే నెం.1లోని అంబేద్కర్ నగర్ లో మొత్తం 642.316 చ.గ. లేదా 537.06 చ.మీ.లోని 38 చ.గ. లేదా 31.77 చ.మీ. విస్తీర్ణంతో గల అవిభాజ్యపు & అనిర్దేశ్యపు వాటా స్థలం దీనితో ప్లాటు నెం.లు ఎమ్‌బిజి-29, ఎమ్‌బిజి-30 మరియు దీనికి ఉపయోగపడు చిన్న బిట్లు లో నిర్మించిన "లక్ష్మీ స్వాతి రెసిడెన్సీ"లో మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.100002/90415, డి.నెం.55-41-4/4/5(12)తో నాల్గవ అంతస్తులో 1080 చ.అ. (ఉమ్మడి ఏరియాలతో సహా) తో గల ఫ్లాట్ నెం.502 యావత్తు హద్దులు : తూర్పు: అమ్మకందారుకు మిగిలిన ఆస్తి, దక్షిణం : 30అ॥ వెడల్పు రోడ్డు, పడమర : ప్లాటు నెం.ఎమ్‌బిజి-28, ఉత్తరం : సొసైటీ స్థలం. ఫ్లాట్ నెం.502 నాల్గవ అంతస్తు హద్దులు : తూర్పు: ఉమ్మడి వరండా & మెట్లు, దక్షిణం : ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : ఫ్లాట్ నెం.501.
3) శ్రీ సభాపతి క్రిష్ణ మోహన్ రాజ్ గారికి చెందిన ఆస్తి - విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా & గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, మద్దిలపాలెం గ్రామంలో భాగంగా గల సర్వే నెం.1 పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో మొత్తం 642.316 చ.గ. లేదా 537.06 చ.మీ.లో 50 చ.గ. లేదా 41.80 చ.మీ. లోని అవిభాజ్యపు & అనిర్దేశ్యపు వాటా స్థలం దీనితో ఫ్లాట్ నెం.లు ఎమ్‌బిజి-29, ఎమ్‌బిజి-30 మరియు దీనికి ఉపయోగపడు చిన్న బిట్లలో నిర్మించిన "లక్ష్మీ స్వాతి రెసిడెన్సీ"లో అసెస్‌మెంట్ నెం.100002/91226, డి.నెం.55-41-4/4/5(4)తో మొదటి అంతస్తులో 1450 చ.అ. (ఉమ్మడి ఏరియాలతో సహా)తో గల ఫ్లాట్ నెం.203 యావత్తు హద్దులు : తూర్పు: అమ్మకందారుకు మిగిలిన భూమి, దక్షిణం : 30అ॥ వెడల్పు రోడ్డు, పడమర : ఫ్లాట్ నెం.ఎమ్‌బిజి-28, ఉత్తరం : సొసైటీ స్థలం. ఫ్లాట్ నెం.203 మొదటి అంతస్తు హద్దులు : తూర్పు: ఓపెన్ స్పేస్, దక్షిణం : ఓపెన్ స్పేస్, పడమర : ఉమ్మడి వరండా మెట్లు & లిఫ్ట్, ఉత్తరం : ఓపెన్ స్పేస్.
4) మెస్సర్స్ పవన్ కార్గో ప్రై.లి., ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సభాపతి క్రిష్ణ మోహన్ రాజ్ గారికి చెందిన ఆస్తి - ఆంధ్రప్రదేశ్, పెదగంట్యాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ గ్రేటర్ విశాఖపట్నం పరిధిలో, ఫకీర్‌తాఖ్యా గ్రామంలో సర్వే నెం.34లోని, ఆటో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియాలో బ్లాక్ -ఇలోని ప్లాట్ నెం.1-ఎ లో 1563.40 చ.గ. లేదా 1307 చ.మీ. విస్తీర్ణం గల స్థలం అందు నిర్మించిన ఎసి షెడ్ యూనిట్ యావత్తు ఆస్తి హద్దులు : తూర్పు: ప్లాటు నెం.1-బి, దక్షిణం : ఎపిఐఐసి హద్దులు, పడమర : 24 మీ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం : 18మీ॥ వెడల్పు రోడ్డు.
తేది : 16-08-2017, ప్రదేశం : విశాఖపట్నం
సం/-అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార బ్రాంచి

ఈనాడు పెళ్లిపందిరి.నెట్
సెప్టెంబర్ 03న రాజమహేంద్రవరంలో
రజక వధూవరుల వివాహ పరిచయ వేదిక
రజక కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ రాజమహేంద్రవరంలో పరిచయ వేదిక నిర్వహిస్తుంది. రిజిష్ట్రేషన్స్ దిగువ చిరునామాల్లో / ఆన్‌లైన్ www.eenadupellipandiri.net లో కూడా చేసుకోవచ్చు.
వేదిక : రివర్‌బే టార్పెడో డెక్ ఫంక్షన్ హాల్, గౌతమ్ ఘాట్ దగ్గర, రాజమహేంద్రవరం.
తేది : సెప్టెంబర్ 03, 2017 ఆదివారం
సమయం : ఉదయం గం. 9:00 ల నుండి
మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఫోన్ : 8008551135
డోర్ నెం. 6-5-5, ఈనాడు ఆఫీస్, ఇన్నీస్‌పేట్, శ్యామల టాకీస్ ఎదురుగా, రాజమహేంద్రవరం
ప్రత్యేకతలివీ:-
- వధువు / వరుడు వారి ఇష్టాఇష్టాల పరిచయం.
- వధువు / వరుడు వివరాలతో కూడిన సి.డి. పంపిణీ.
- ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 "కాంటాక్ట్ నంబర్స్" 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.
- ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ వోచర్ అందచేయబడును.
- పరిచయ వేదికకు వచ్చిన వధువు/వరుడు తో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.
- రిజిష్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2,100/- మాత్రమే.
ఈనాడు
(ఈ క్రింద ఇచ్చిన ఈనాడు కార్యాలయాలలో (మ॥ గం. 02.00 ల నుండి సాయంత్రం గం. 05.30 ల వరకు) వివరాలు నమోదు చేసుకోవచ్చు.)
రిజిస్ట్రేషన్ కోసం వచ్చునపుడు వధువు / వరుడుల ఐ.డి. ప్రూఫ్ తీసుకురాగలరు.
KAKINADA : 8008550135 | VISAKHAPATNAM : 8008550215 | BHIMAVARAM : 8008550136 | T.P.GUDEM : 8008551136 | ELURU : 7995002796 | VIJAYAWADA : 8008003509

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఉప్పు కణాలే... తుప్పు మూలాలు..!



సముద్రంపై పొగమంచులా ఉప్పుతో కూడిన తేమ

తుక్కుగా మారుతున్న తీరం

గాలిలో లవణ ధూళి పెరిగి భవనాలకు అనర్థాలు

ఈనాడు, విశాఖపట్నం

30 శాతం మన్నిక హుష్‌కాకి..

నూతన భవనాలకు 50 నుంచి 80 ఏళ్ల వరకూ జీవిత కాలం ఉంటుందంటారు. కానీ విశాఖలోని సముద్రతీరానికి 3 కి.మీ. లోపు ఉన్న భవనాలకు మాత్రం ఈ తరహాలో మన్నిక కనిపించడంలేదు. ఉప్పు కారకాల వల్ల భవనాల జీవిత కాలం 35 ఏళ్ల నుంచి 60ఏళ్లకి పడిపోతోంది. ఇప్పటికే బీచ్‌రోడ్డులోని చాలా ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి.


బీచ్‌రోడ్డులో రంగు కోల్పోయిన భవనాలు

★★ తేమగాలుల్లోని ఉప్పు ఆయా భవనాల్లో ఇనుము ఎక్కడ కనిపిస్తే అక్కడ అతుక్కుపోయి ఆక్సీకరణ చెందడం వల్ల అవి తుక్కుగా మారుతున్నాయి. ఒక భవనం నిలబడాలంటే దాని నిర్మాణంలో వాడే ఇనుమే ఆధారంగా నిలుస్తుంది. అదే బలహీనపడిపోతోందని నిపుణులు అంచనాలు వేస్తున్నారు. విశాఖ తీరంలోని 80 శాతం పైగా ఇళ్లపై ఈ ప్రభావం కనిపిస్తోందనేది ఒక పరిశీలన.

★★ కిటికీలు, బాల్కనీల్లోని ఇనుపచువ్వలు, మెట్లు, తాగునీటి పైపులైన్లు, ద్వారాలకు ఉంటే లింకులు.. ఇలా ఎక్కడ ఇనుము ఉంటే అవన్నీ చాలా తక్కువకాలంలోనే పాడైపోతున్నాయి. భవనం నిర్మించిన రెండేళ్ల లోపే ఇవన్నీ తుప్పుపట్టిపోతున్నాయని నిర్మాణదారులు వాపోతున్నారు.

★★ కిటికీల నుంచి, ద్వారాల మీదుగా లోనికి వచ్చిన ఉప్పు కణాలు ఇంట్లోని ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు, ఫ్రిజ్‌లు, వంటపాత్రలు, బీరువాలు.. ఇలా ఇనుము, ఉక్కు వస్తువులపై ప్రతాపం చూపిస్తున్నాయి. కొన్ని ఇళ్లలో ఇవి త్వరగా మరమ్మతులకు గురవుతున్నాయి.

ఈ గంట ఏం చెబుతోందో చదవండి..



బీచ్‌రోడ్డులోని కాళీమాత ఆలయంలోని గంట ఇది. ఇది ఇత్తడితో తయారైంది. పైన ఇనుప కడ్డీకి వేలాడదీశారు. ఇక్కడ బాగా గమనించాల్సింది ఏమిటంటే.. ఇత్తడితో చేసిన గంట మన్నిక బాగానే ఉంది. కానీ ఇనుప కడ్డీ మాత్రం తుప్పుపట్టిపోయింది. గాలిలో ఉప్పు కారకాలు ఎంత చేటు చేస్తాయో చెప్పడానికి ఇదొక చిన్న ఉదాహరణ. సముద్రానికి అభిముఖంగా ఉన్న కట్టడాల్లో ఇనుము పరిస్థితి దాదాపు ఇలాగే ఉంది.

ఉప్పు ఎలా పుడుతుంది..

వివిధ నదులు మోసుకొచ్చే లవణాలు సముద్రాల్లోకి చేరుతాయి. సముద్రాల నీరు నిరంతరం ఆవిరిగా మారి వాతావరణంలో కలిసిపోతుంది. కానీ నదుల ద్వారా వచ్చిన లవణాలు మాత్రం సముద్రనీటి అలాగే ఉండిపోతాయి. ఆ లవణాల్లో ప్రధానంగా సోడియం క్లోరైడ్ ఉండటం వల్ల సముద్రపు నీటికి ఉప్పదనం వస్తుంది. సముద్రపు నీటిలో పేరుకుపోయిన ఉప్పు ప్రభావం తీరానికి వెళ్లేకొద్దీ అనుభవమవుతూ ఉంటుంది. మన చర్మం జిడ్డుగా మారుతూ ఉంటుంది. ఇదంతా లవణ ప్రభావమే. సముద్రం నుంచి నీటిఆవిరి వాతావరణంలోకి చేరేటపుడు అతి తేలికైన ఉప్పు కణాలు కూడా దానితో కలిసి పైకి లేస్తాయి. మరోవైపు సముద్రపు అలలు వేగంగా ఒడ్డుకు చేరి, లోనికి వెళ్లే సందర్భంలోనూ ఉప్పు కణాలు ఒకదానికొకటి ఢీకొని పైకిలేచి.. గాలితో పాటు ప్రయాణం చేస్తాయి. దీనివల్ల ఆ ప్రాంతమంతా పొగమంచు కమ్మేసినట్టుగా కనిపిస్తుంది.



ప్రభావం 10కి.మీ వరకు..

తేమగాలిలో కలిసి పయనించే ఉప్పు కణాలు తీరం నుంచి సుమారు 10 కి.మీ. వరకూ విస్తరించే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఉప్పు ప్రభావం సముద్రపు అలలకు 3 కి.మీ. లోపు ఉండే భవనాలకు ఎక్కువగా.. ఆ తర్వాత వెళ్లేకొద్దీ తక్కువగా ఉంటుందని స్పష్టంచేస్తున్నారు.


ఆ తప్పే.. విశాఖలో తుక్కైంది

సముద్ర తీర ప్రాంతాల్లోని భవనాలపై ఉప్పు ప్రభావం సహజంగానే ఉంటుంది. కానీ ఆ ప్రభావం విశాఖ నగరంలో మరింత ఎక్కువగా ఉంది. దీనికి కొన్ని కీలక కారణాలే ఉన్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

★★ ఉప్పుశాతం పెరగడానికి ప్రధాన కారణం.. పరిశ్రమల విస్తరణ సరిగా లేకపోవడం. విశాఖ నగరంలో ఓడరేవుతో సహా, ఇతర పరిశ్రమలు చాలావరకూ దక్షిణ దిక్కులోనే ఉన్నాయి. నగరమంతా ఉత్తర దిక్కున విస్తరించింది. ఏడాదిలో 9 నెలల పాటు గాలులన్నీ దక్షిణం నుంచి ఉత్తరానికి వీస్తాయి. పరిశ్రమల నుంచి విడుదలయ్యే కాలుష్య కారకాలు కూడా ఈ గాలులతో కలవడం వల్ల ఉప్పు ప్రభావం మరింత పెరిగిపోతోంది. పీఎం2, పీఎం10 రేణువులు ఎక్కువై వాటికి ఉప్పు కారకాలు జతకలిసి, అవి భవనాలపైన, వాహనాల మీద.. ఇతరత్రా వస్తువులపై పడి వాటిని నిలువునా తొలిచేస్తున్నాయి.

★★ మరో ముఖ్యకారణం.. విశాఖలో ఉక్కపోత ఎక్కువగా ఉండటం. ఈ ఉక్కపోత, గాలిలో చలనం నెమ్మదించడంతో ఉప్పు కారకాలన్నీ చాలాకాలం వస్తువులను పట్టి ఉంచేలా చేస్తున్నాయి. అంతేగాక అవి ఎక్కువదూరం ప్రయాణించకుండా సముద్రానికి దగ్గర్లో ఉన్న భవనాల మీద ప్రభావం చూపేలా చేస్తున్నాయి.

★★ విశాఖకు చుట్టుపక్కల ఎత్తయిన కొండలున్నాయి. దీంతో సముద్రం వైపు నుంచి ఉప్పును మోసుకొచ్చే తేమగాలులు ఎక్కువ దూరం విస్తరించకుండా కొండకు ఇటువైపే ఉండిపోవడమూ భవనాలకు శాపంగా మారుతోంది.



తుప్పుతో దెబ్బతిన్న విద్యుత్తు స్తంభాలు

పరిష్కారం ఏమిటి?

★★ **ఇనుముకు కోటెడ్ పెయింట్లు:** ప్రధానంగా ఇనుము ఎక్కడైతే ఉంటుందో అక్కడ జింక్‌ఆక్సైడ్ ఎక్కువగా ఉన్న కోటెడ్ పెయింట్లను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. 3 దఫాలుగా దీన్ని పూసి.. ఆ తర్వాత ఆపాక్సీ పెయింట్లను వాడితే 4, 5 ఏళ్ల వరకూ మన్నిక ఉండొచ్చు.

★★ **గోడలకు వెదర్ ప్రూఫ్:** గోడలకు ఎక్కువ కాలం మన్నాలంటే ముందుగా ప్రైమర్ సీలర్‌కోట్ పెయింట్‌ను వాడాలి. గోడల్లో వెలువడే పగుళ్లలోకి ఈ పెయింట్ వెళ్లి.. వాటర్‌ప్రూఫ్‌గా పనిచేస్తుంది. దీనిమీద వెదర్ ప్రూఫ్ పెయింట్‌ను వాడితే తుప్పు నుంచి బయటపడొచ్చు. ఇదంతా బాహ్య గోడలకే. ఈ పెయింట్లు ఒక్కోటి లీటరు రూ.600 ఉన్నట్టు నిపుణులు చెబుతున్నారు. వీటిని వాడటం వల్ల 6 ఏళ్ల పాటు మన్నిక వస్తుందని చెబుతున్నారు. అపార్ట్‌మెంట్‌లో ఒక ఫ్లాట్ బయట గోడలకు ఈ రంగు వేయాలంటే రూ. 25 వేలు నుంచి రూ. 35 వేలు అవుతోంది. అదే 20 ఇళ్ల వయసున్న అపార్ట్‌మెంట్ మొత్తానికి పెయింట్ వేయడానికి రూ. 4 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకూ ఖర్చవుతుంది.

★★ **యూపీవీసీ కిటికీలు:** విశాఖలో తీర ప్రాంత ఇళ్లకు ఇప్పుడు ఎక్కువగా అన్‌ప్లాస్టిసైజ్ పాలీవినైల్ క్లోరైడ్(యూపీవీసీ) కిటికీల్ని ప్రతిపాదిస్తున్నారు. ఇవి అందాన్ని పెంచడంతో పాటు శబ్దరహితంగా, సున్నితంగా, సౌకర్యంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఒక కిటికీ ధర రూ. 6 వేల వరకూ ఉంటుంది.



యూపీవీసీ కిటికీల నమూనా

★★ **స్లాగ్ సిమెంట్:** తీరప్రాంతాల్లో నిర్మించే ఇళ్లకు ఈ తరహా సిమెంట్‌నే నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో సున్నపు రాయి(లైమ్‌స్టోన్) గాఢత ఎక్కువగా ఉంటుంది. ఇది గోడకు గట్టిదనాన్ని ఇస్తుంది. అయితే ఇతర గ్రేడ్ సిమెంట్‌లతో పోల్చితే.. ఈ సిమెంట్‌తో వేసిన శ్లాబ్ పూర్తిస్థాయిలో సిద్ధమవడానికి 5 రోజుల వరకూ పడుతోంది. మన్నిక మాత్రం చాలా బాగుంటుందని, సహజ దృఢత్వం వస్తుందని నిపుణులు చెబుతున్నారు. గ్రేడ్ సిమెంట్లతో పోల్చితే ఇది బస్తాకు రూ. 30 నుంచి రూ.50 వరకూ అధికంగా ఉంటుందంటున్నారు.

30 శాతం తగ్గుతున్న నిర్మాణాల మన్నిక

ఇనుము తక్కువగా వాడాలంటున్న నిపుణులు

మార్కెట్లో ప్రత్యామ్నాయ సాంకేతికత


తుప్పు పట్టిన ఓ ఇంటి డీటీహెచ్ పరికరం

★★ గాలిలో కాలుష్యం పెరిగిపోయి పీఎం2, పీఎం10 రేణువులతో కలిసి ఉప్పు.. భవనాల గోడల మీద, ఇనుము మీద, వాహనాల మీద బాగా బొడిపెల్లాగా పేరుకుపోతోంది. ఎప్పుడైనా వర్షం పడినప్పుడు ఈ ఉప్పు వ్యర్థాలన్నీ కొట్టుకుపోతూ తమతోపాటు రంగును, గోడల రూపాన్ని లాక్కెళ్లిపోతున్నాయి.

డిజైన్‌లో మార్పులు చేసుకోవాలి..



★ తీరప్రాంతాల్లో కట్టుకునే ఇళ్ల డిజైన్లలో కొద్దిగా మార్పులు చేసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. పైకప్పు, అలాగే పైపుల అమరిక ఇవన్నీ కొద్దిగా వాలుగా ఉండేలా డిజైన్ చేసుకుంటే ఉప్పు కారకాలు పడినా ఎండ తీవ్రత పెరిగేకొద్దీ అవి జారిపడిపోతాయి.

★ గోడలు, ఇనుము ఉపరితలాలు గరుకుగా ఉండేకుంటే చాలా నునుపుగా ఉండే పెయింట్లను ఎంచుకోవాలి. ఇలా చేసినపుడు వాటిపై పడిన ఉప్పు కణాలు గోడలకు పట్టకుండా జారిపోతాయి. ★ సన్‌షేడ్‌ల నిర్మాణంలో ఇనుప చువ్వలపైన సిమెంటు మందాన్ని కాస్త పెంచితే ఉప్పు ప్రభావం లోపలికి చొరబడదు. ఇది నిపుణుల సలహా ప్రకారం చేయాలి.

- ప్రొఫెసర్ జీవీఆర్ శ్రీనివాసరావు, ఏయూ సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి

కురుసురదీ ఇదే సమస్య..



భవనాలంటే అక్కడక్కడా ఇనుముంటుంది. కానీ బీచ్‌రోడ్డులో ప్రదర్శనకు ఉంచిన కురుసుర జలాంతర్గామిలో ఉన్నదంతా ఇనుమే. దీన్ని రక్షించడానికి గత కొన్నేళ్లుగా 'ఇంటర్‌షీన్' అనే పెయింట్‌ను వాడుతున్నారు. ఇందులో రబ్బరు గుణం ఉండే కారకాలు దీన్ని తుప్పు పట్టకుండా చేస్తాయని అధికారులు చెబుతున్నారు. కురుసురకు వేయడానికి నౌకాదళమే ఉచితంగా 320 కిలోల పెయింట్‌ను అందిస్తోంది.


మత్స్యదర్శిని గోడలపై చేపల ఆకారంలోని ఇనుప ఊచలు ఇలా..

నిర్వహణపై అశ్రద్ధ చేయకూడదు..



తీరప్రాంత ఇళ్ల యజమానులు వాటి నిర్వహణ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏమాత్రం అజాగ్రత్త వహించినా భవనం మన్నికనే పోగొట్టుకోవాల్సి ఉంటుంది. బాహ్యంగా కనిపించే చోట్ల సాధ్యమైనంతగా ఇనుమును తగ్గిస్తే మంచిది. అవసరం ఉంటే తప్ప.. కిటికీలు తెరవకూడదు. లేకపోతే ఇంట్లో వస్తువుల్ని ఉప్పు కారకాలు పాడుచేస్తున్నాయి.

– పీలా కోటేశ్వరరావు, క్రెడాయ్ అధ్యక్షుడు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

జీవితం మళ్లీ మొదలైంది

త్రివిధ దళాలకు విద్యా బోధన..

భావిజీవితానికి ఉపయోగపడుతుందంటున్న సైనికులు

న్యూస్‌టుడే, ఏయూ ప్రాంగణం


ఎయిర్ చీఫ్ మార్షల్ బీరేంద్రసింగ్ ధనోవతో వీసీ ఆచార్య నాగేశ్వరరావు తదితరులు

> **ఎ.కె.47లు పట్టుకొన్న చేతుల్లో ఇప్పుడు కలాలు కదలాడుతున్నాయి. ఎప్పుడో వదిలేసిన పుస్తకాలు మళ్లీ వారి జీవితంలో భాగమయ్యాయి. తరగతి గదులు వారి పాతజ్ఞాపకాలు గుర్తుచేస్తున్నాయి. సైన్యంలో అలవడిన క్రమశిక్షణ ఇక్కడా కనిపిస్తోంది. జీవితం మళ్లీ మొదలైందన్నట్లు.. వారంతా విద్యార్థులయ్యారు. భావిజీవితాన్ని మలచుకుంటున్నారు.**

ఆంధ్రా విశ్వవిద్యాలయం రక్షణ రంగంలోని వారికి అందిస్తున్న పలు కోర్సులు సైనికులను మళ్లీ చదువుల వైపు తీసుకొచ్చింది. వారిలో కొంతమంది పదవీ విరమణ చేసిన వారు ఉండగా.. కొందరు సర్వీసు కొనసాగిస్తున్న వారూ ఉన్నారు.

యుక్త వయసులోనే సైనికులుగా చేరేవారు ఎక్కువమంది 10వ తరగతి, ఇంటర్మీడియెట్ విద్య వరకే చదువుతారు. దాదాపు 15 నుంచి 20 ఏళ్లకుపైగానే సేవలందించి పదవీ విరమణ చేస్తారు. ఇలా సాగించిన వారు తగిన విద్యార్హతలు లేకపోవడం వల్ల బ్యాంకులు, ఇతర సంస్థల వద్ద సెక్యూరిటీలుగా సర్దుకుపోతున్నారు. సైన్యం, వైమానిక దళం, నావికా దళంలో అలుపెరుగని సేవలందించిన వీరంతా పౌర జీవితంలో మెరుగైన స్థితిని పొందాలంటే పదవీ విరమణ నాటికే ఉన్నత విద్య, సాంకేతిక విద్య పొందేలా కార్యాచరణ చేపట్టారు. రక్షణ రంగాలు ఆంధ్ర విశ్వవిద్యాలయంతో విద్యా ఒడంబడికలు చేసుకొని తమ సైనికులకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇప్పిస్తున్నాయి. డిప్లమోలు, పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమోలు, బీఏ, బీఎస్సీ, బీకాం తదితర సంప్రదాయ కోర్సులు, ఇంజినీరింగ్, ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ, యోగా, విపత్తుల నిర్వహణ, ఫైర్ సేఫ్టీ, విదేశీ భాషలు ఇలా ఎన్నో కోర్సులు నేర్పుతున్నారు. కొన్ని ఇప్పటికే ప్రారంభమయ్యాయి. దాదాపు 300 మంది ప్రస్తుతం ఏయూలో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందుతున్నారు.

ప్రత్యేక సెలవులు..

త్రివిధ దళాల్లోని వైమానిక, నావికాదళం, సైన్యంలో పనిచేసే సైనికులు, అధికారులకు విద్యనందించేందుకు ప్రత్యేక సెలవులు ఇస్తారు. సైనికులు తమకు కేటాయించిన సెలవు రోజుల్లో ఈ కోర్సులను పూర్తిచేసి తిరిగి తమ విధుల్లో చేరుతారు. సైన్యం నుంచి పదవీ విరమణ దశకు చేరుకున్న వారికి ఇలా వివిధ కోర్సులను అందిస్తారు.

ఇవీ పరిశోధనలు...

రక్షణ విద్యలో పరిశోధనలను ఒక భాగంగా చేర్చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని నాలుగు ప్రధాన విభాగాల ద్వారా పరిశోధనలు సాగిస్తారు. ▼▼ అండమాన్, నికోబార్ దీవుల్లో విమానాశ్రయాలున్నాయి. ఇక్కడి విమానాలు ఎక్కువగా తుప్పు పడుతుంటాయి. వీటిని రక్షించడానికి కరోషన్ చేయడం అవసరం. ఏయూ కెమికల్ ఇంజినీరింగ్ విభాగం అతి పురాతనమైనది. కెమికల్ ఇంజినీరింగ్ ద్వారా కరోషన్‌కు ఎటువంటి సహాయం అందించగలరన్న అంశంపైనా పరిశోధనలు సాగిస్తారు.

▼▼ రన్‌వేలు ఉంటాయి. యుద్ధ సమయాల్లో బాంబులు పడి దెబ్బతింటుంటాయి. వీటికి సత్వరమే మరమ్మతులు చేయాలి. ఇలా చేయడానికి సాంకేతిక పరిజ్ఞానం అవసరం. ఏయూలోని సివిల్ ఇంజినీరింగ్ విభాగం కూడా చాలా ప్రముఖమైనది. ఈ విభాగం రోడ్లు, భవనాల నిర్మాణ పరిజ్ఞానంలో అనుభవజ్ఞులు ఉన్నారు. ఈ విభాగం ద్వారా రన్‌వేల అభివృద్ధిపై పరిశోధనలు సాగిస్తారు.

▼▼ నానో పరిజ్ఞానం కూడా వైమానిక దళానికి అవసరం. ఈ పరిజ్ఞానాన్ని ఏయూ నానో టెక్నాలజీ కేంద్రం ద్వారాను, సైబర్ సెక్యూరిటీలో సహాయాన్ని ఏయూలోని సైబర్ సెక్యూరిటీ కేంద్రం ద్వారా అందించనున్నారు. ఈ విషయంపై చర్చించేందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఎయిర్ చీఫ్ మార్షల్ బీరేంద్రసింగ్ ధనోవ సెప్టెంబరు 8న ఏయూకు రానున్నారు.

ముమ్మరంగా తరగతులు...

రక్షణ రంగాల వారికి కేటాయించిన కోర్సులు ఇప్పటికే ముమ్మరంగా సాగుతున్నాయి. వీటిలో విపత్తుల నిర్వహణ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) ఒకటి. ఈ విభాగంలో ఒక బ్యాచ్ కోర్సు పూర్తిచేసుకొని వెళ్లింది. రెండో బ్యాచ్ ప్రారంభించారు. మూడో బ్యాచ్ అక్టోబరులో మొదలవుతుంది. విపత్తుల నిర్వహణలో డిప్లమో కోర్సు చేయడం ద్వారా సైనికులు పదవీ విరమణ అనంతరం వివిధ విభాగాల ద్వారా ఉపాధి పొందే అవకాశం ఉంటుంది. విపత్తుల నిర్వహణ చాలా ప్రధానమైనది. ప్రతి బ్యాచ్‌కు 60 మంది చొప్పున త్రివిధ దళాలకు చెందిన సైనికులు ఇక్కడ శిక్షణ పొందుతున్నారు. ఏడాదికి నాలుగు బ్యాచ్‌లు కోర్సు చేస్తాయి. యోగా, ఫైర్ ఇండస్ట్రియల్ సేఫ్టీ, సైబర్ సెక్యూరిటీలో సర్టిఫికెట్ కోర్సులు అందిస్తున్నారు. ఆరు నెలల కోర్సుగా మెరీన్ ఇంజినీరింగ్ అందిస్తున్నారు. విదేశీ భాషలను వైమానిక దళ అధికారులు నేర్చుకున్నారు. జపనీస్, ఫ్రెంచి, అరబిక్ భాషలు అభ్యసించారు. వైమానిక దళంలో ఎయిర్ మెన్‌లకు బీఏ, బీకాం డిగ్రీ కోర్సులను దూరవిద్యలో ప్రత్యేక ఫీజు విభాగంలో అందిస్తారు. సాయంకాల కోర్సులుగా బీఈ, నాలుగేళ్ల బీటెక్, రెండేళ్ల ఎగ్జిక్యూటివ్ ఎంబీఏలు అందివ్వనున్నారు.


ఏయూలో త్రివిధ దళాల్లోని వారికి విపత్తుల నిర్వహణపై డిప్లొమా కోర్సుపై శిక్షణ

20 ఏళ్లు సేవలందించా..



వైమానిక దళంలో 20 ఏళ్లు సేవలందించాను. ఏయూలో మాకు అందిస్తున్న విపత్తుల నిర్వహణ సర్టిఫికెట్ కోర్సు ఉపయుక్తమవుతుందని భావిస్తున్నాను. ఇలా నేర్చుకొనే అవకాశం రావడం పట్ల ఆనందంగా ఉంది. ఈ కోర్సును బాగా నేర్పుతున్నారు. అనుభవజ్ఞులైన ఆచార్యులు అవగాహన కల్పిస్తున్నారు. సైనికులే కాదు. సాధారణ ప్రజలు కూడా నేర్చుకోదగిన కోర్సు..

– అనీఫ్ సయ్యద్, పూనే వైమానిక దళం



దక్షిణ భారతదేశంలో..: రక్షణ రంగంలోని వారికి విద్యనందించే విశ్వవిద్యాయాలు దేశంలో మూడు నాలుగున్నాయి. దక్షిణ భారతదేశంలో మన విశ్వవిద్యాలయం ఒకటి. ప్రీ రిలీజ్ కోర్సుల వల్ల సైనికులకు చాలా ఉపయోగం కలుగుతుంది. నాలుగేళ్లు ఇక్కడ ఉండి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించేలా ప్రత్యేక ఇంజినీరింగ్ కోర్సులను నిర్వహించనున్నాం. వచ్చే ఏడాది నుంచి ఇవి అమలయ్యేలా కార్యాచరణ జరుగుతోంది.

–ఆచార్య పి.ఎస్.అవధాని, ప్రిన్సిపల్, ఏయూ ఇంజినీరింగ్ కళాశాల

రక్షణ రంగ జర్నల్‌లో ఏయూకు చోటు: రక్షణ రంగం ఒక జర్నల్‌ను తీసుకొస్తోంది. ఇందులో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఒక చాప్టర్‌ను కేటాయిస్తున్నారు. ఈ జర్నల్ ప్రపంచ దేశాలకు వెళ్తుంది. దీంతో పాటు ఏయూ ఖ్యాతీ పెరుగుతుంది. రక్షణ రంగాలు వర్సిటీని ప్రఖ్యాతమైనదిగా గుర్తించారు. వివిధ కోర్సుల్లో ప్రస్తుతం ఏయూలో 300 మంది త్రివిధ దళాల సైనికులు చదువుతున్నారు. రాబోయే రోజుల్లో క్యాంపస్‌లో చదివేవారి సంఖ్య 1,000కి చేరాలి. ఈ కోర్సుల ద్వారా రాబోయే రెండేళ్లలో రూ. 50 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు ఆదాయం వస్తుంది. **– ఆచార్య జి.నాగేశ్వరరావు, ఉపకులపతి, ఆంధ్ర విశ్వవిద్యాలయం**

ఇంజినీరింగ్ ఆచార్యులతో..: సెప్టెంబరులో ఎయిర్ చీఫ్ మార్షల్ ధనోవ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ఆచార్యులతో సమావేశమవుతారు. వివిధ పరిశోధనల దగ్గర్నుంచి.. ప్రస్తుతం అందిస్తున్న కోర్సులు, రాబోయే రోజుల్లో అందించనున్న కోర్సులపైనా చర్చిస్తారు.

రెస్క్యూ ఆపరేషన్..



రెస్క్యూ ఆపరేషన్ నుంచి వివిధ అంశాలపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో సర్టిఫికెట్ కోర్సుగా అందిస్తున్నాం. సైనికులకు ఈ కోర్సు ఉపయుక్తమవుతుంది. దేశ రక్షణలో సేవలందించిన వారికి విద్య నేర్పడం గొప్ప అవకాశంగా భావిస్తున్నా. మూడు నెలల కోర్సును ఏడాది కోర్సుగా అందించేందుకు కృషి జరుగుతోంది.

– డాక్టర్ సి.వి.నాయుడు, మీటీరియలజీ, ఓషనోగ్రఫీ

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ప్రతిభ

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

భారత జాతీయోద్యమం

✪ వందేమాతర ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి
జవాబు: 3

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జి B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సెస్ 2) సెంట్రల్ ప్రిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'బిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేడ్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్‌బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లొఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-1	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం


ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా బీచ్‌రోడ్‌లో నిర్వహించిన నడక కార్యక్రమంలో బెలూన్లు విడిచిపెడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వైజాగ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్‌లో ఉదయం నడక, మ్యూజియంలో ఛాయా చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. బీచ్‌రోడ్‌లో కాళిమాత ఆలయం వద్ద శనివారం ఉదయం ఫొటోగ్రఫీ దినోత్సవ నడకను కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. బెలూన్లు వదిలారు. కెమేరా తీసుకొని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ స్వయంగా ఫొటోలు తీశారు. కాళిమాత ఆలయం నుంచి వైఎంసీఏ వరకు నడక కార్యక్రమం జరిగింది. అనంతరం విశాఖ మ్యూజియంలో ఫొటో జర్నలిస్టులు చిత్రించిన ఛాయా చిత్రాలతో ఏర్పాటుచేసిన ప్రదర్శనను జీవీఎంసి కమిషనర్ హరినారాయణన్ ప్రారంభించి తిలకించారు. యూనియన్ ప్రతినిధులు కమిషనర్‌ను సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. యూనియన్ ప్రతినిధులు, పలు పత్రికల ఫొటో జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్


విజేతలైన విద్యార్థులతో విద్యానికేతన్ నిర్వాహకులు

శ్రీప్రకాశ్‌లో...

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కాపులుప్పాడలోని శ్రీప్రకాశ్ విద్యానికేతన్‌లో శనివారం ఛాయాచిత్ర ప్రదర్శన నిర్వహించారు. చండీఘర్‌కు చెందిన కెప్టెన్ సురేశ్‌శర్మ, అంతర్జాతీయ ఫొటోగ్రఫీ కౌన్సిల్ సభ్యుడు బీకే అగర్వాల్ ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థుల తీసిన చిత్రాల ప్రదర్శన ఎంతో బాగుందని కితాబిచ్చారు. అనంతరం పలువురు సీనియరు ఫొటోగ్రాఫర్లు ఫొటోలు తీయడంలో మెలకులవలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. 350 మంది విద్యార్థులు తీసిన 900 ఫొటోలను పోటీల్లో ప్రదర్శించారు. మొదటి 5 స్థానాల్లో నిలిచిన చిత్రాలు తీసిన విద్యార్థులకు శ్రీప్రకాశ్ డైరక్టరు చిట్టూరి వాసుప్రకాశ్ బహుమతులు అందించారు.

9999 @ రూ.3.54 లక్షలు

ముగిసిన ఫ్యాన్సీ నంబర్ల వేలం

మాధవధార, న్యూస్‌టుడే: ఆర్టీఏ అధికారులు ఆన్‌లైన్‌లో బ్లాక్ చేసిన ఫ్యాన్సీ నంబర్లకు నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న వేలంపాటలు శనివారంతో ముగిసింది. ఆఖరి రోజు 18 నంబర్లకు వేలం వేస్తే... అందులో 7 నంబర్లను ప్రభుత్వం ధర కంటే అధికంగా బిడ్ వేసి వాహనదారులు దక్కించుకున్నారు. ఇందులో 9999 నంబరుకు ప్రభుత్వం రూ. 50 వేలు నిర్ణయించగా... రూ. 3.54 లక్షలకు, 3456 నంబరుకు రూ. 20 వేలు నిర్ణయించగా.... రూ. 3.35 లక్షలకు వాహనచోదకులు పాడుకున్నారు. 8888ను రూ. 76 వేలకు, 7777ను రూ. 75 వేలకు, 4455ను రూ. 50 వేలకు, 5678ను రూ. 42 వేలకు, 8118ను 30,600లకు వాహనచోదకులు దక్కించుకున్నారు. మిగిలిన నంబర్లకు ఒక్కో దరఖాస్తు మాత్రమే రావడంతో ప్రభుత్వం నిర్ణయించిన ధరకే వాటిని కేటాయించారు.

✦ గత నాలుగు రోజులుగా మొత్తం 66 ఫ్యాన్సీ నంబర్లకు వేలం నిర్వహించగా ఇందులో 26 నంబర్లను ప్రభుత్వ ధర కంటే అధిక బిడ్ వేసి వాహనదారులు దక్కించుకున్నారు. దీంతో రవాణాశాఖకు రూ. 20,890,39 ఆదాయం వచ్చింది.

✦ ఆన్‌లైన్‌లో మొత్తం 9 సిరీస్‌ల్లో నంబర్లను బ్లాక్ చేశారు. అందులో ఒక సిరీస్‌లోని 66 నంబర్లకు మాత్రమే వేలం వేశారు. మిగిలిన 8 సిరీస్‌ల్లోని నంబర్లకు త్వరలో వేలం వేస్తామని అధికారులు తెలిపారు.

అమిత్‌షాకు ఘనంగా స్వాగతం పలకాలని పిలుపు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: దక్షిణాది రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి విజయవాడ వస్తున్న జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పర్యటన విజయవంతం చేయాలని పార్లమెంటు సభ్యుడు కంభంపాటి హరిబాబు అన్నారు. దసపల్లాహిల్స్ భాజపా కార్యాలయంలో శనివారం పదాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో మూడు రోజుల పాటు అమిత్‌షా విజయవాడలో పర్యటించనున్నట్లు తెలిపారు. 28న అమిత్‌షాకు పెద్దఎత్తున కార్లతో స్వాగతం పలకాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని.. బూత్ కమిటీలు పూర్తిచేసి వార్డు స్థాయిలో బలోపేతం చేయాలన్నారు. నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర, సీనియర్ నాయకులు పి.వి.చలపతి రావు, ఎమ్మెల్సీ మాధవ్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ హరిబాబు

సురభి.. సందడి

సెల్‌పాయింట్ షోరూం ప్రారంభం

గురుద్వారా, న్యూస్‌టుడే: సీతమ్మధార అల్లూరి సీతారామరాజు కూడలి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెల్‌పాయింట్ షోరూంను జెంటిల్‌మెన్ ఫేమ్ సురభి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 69వ షోరూం ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. షోరూం ఎండీ మోహన్ పాండే మాట్లాడుతూ 2001లో నగరంలోని డైమండ్ పార్కులో తమ తొలి షోరూం ప్రారంభించగా.. ఇది 69వ షోరూం అన్నారు. వచ్చే ఏడాదికి 100 షోరూంలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. మొదటి సెల్‌ఫోన్ కొనుగోలు చేసిన వినియోగదారుడికి నటి చేతుల మీదుగా అందజేశారు. డైరక్టర్ బాలాజీ పాండే, తదితరులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సినీ నటి సురభి

అప్పన్న సన్నిధిలో ప్రముఖులు

సింహాచలం,న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఎంపీలు రాపోలు భాస్కర్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తమిళనాడు రాష్ట్ర ఎంపీ వి.సత్యభామ, రాష్ట్ర ఇంధన వనరుల శాఖ సలహాదారులు కె.రంగనాథం, ఆంధ్రాబ్యాంకు ఈడి ఎస్‌కె.కలార స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడ మండపం ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అస్థాన మండపంలో పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామి ప్రసాదం అందజేశారు.


కప్పస్తంభం వద్ద ఇంధన వనరుల శాఖ సలహాదారులు రంగనాథం


అప్పన్న ఆలయంలో ఎంపీలు రాపోలు ఆనందభాస్కర్, వి.సత్యభామ





Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to: pratibhadesk@eenadu.net

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.



Writer

- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.
Eg: He said, 'I will come'. Indirect speech: He said that he <u>would come</u>.

2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).
Eg: Would you lend me your pen please?

3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).
Eg: I would he were here now. (= I wish he were....).

4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).
Eg: I would rather die than tell a lie.

5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).
Eg: I would like to visit America. (not possible right now).

6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:
Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)

7) 'Would' with 'not' means refusal to do something.
Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English - వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a <u>noun</u> or an '-ing' form (gerund).
Eg: I enjoyed the trip (noun).



★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.

b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.
Eg: He denied that he had stolen the book.

c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.

★ Same is the case with appreciate, regret, avoid, and consider.

- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).
b) I should be at office by 10 (Duty).
c) I should be at the station by 10, or I will miss the train (Necessity).
d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ *COULD* is i) the past form of can. It means being able to do something in the past.
Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).
Eg: I <u>thought</u> that he <u>could help</u> me.

ii) It is used in indirect speech too, in place of can.
Eg: He said, 'I think he <u>can help</u> her'.
Indirect speech: He said that he <u>could help</u> her.

iii) 'Could' expresses for probability.
Eg: He could be dangerous (= it is probable that he will cause danger).

iv) 'Could' in the question form expresses the politest form of request.
Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.


Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).
Eg: The title is appropriate for the movie
✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).
Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).
Eg: Pets can discriminate between their owners and others.
b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).
Eg: Present employment policies still discriminate against women.
✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).
Eg: The tenant of the house is refusing to vacate the house.
✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.
✪ Sensible X Foolish.
Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్ఠాత్మకమైన)
Eg: My friend holds a prestigious post in the government.
✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).
Eg: His earnings are insignificant.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

గుడ్డు గోడు!

విద్యార్థి ఆరోగ్యంగా ఉంటే చదువు తలకెక్కుతుందని వైద్యులు చెబుతున్నారు. విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం అందించాలని సూచిస్తున్నారు. పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో వారానికి మూడు రోజులు గుడ్లు ఇవ్వాలని ప్రతిపాదించింది. పాఠశాలలకు గుడ్లు అందించేందుకు కొన్ని ఏజెన్సీలను కూడా ఎంపిక చేసింది. అంత వరకు బాగానే ఉంది. వాటిపై పర్యవేక్షణ లేక పోవడంతో ఏజెన్సీలు ఆడింది ఆట పాడింది పాట చందంగా వ్యవహరిస్తున్నాయి.

న్యూస్‌టుడే, సబ్బవరం

★ పరిమాణం గోళీ అంత.. ఉడికిస్తే కుళ్లిన కంపు
★ సబ్బవరం మండలంలోని పాఠశాలలకు సరఫరా



వెదుళ్లనరవ పాఠశాలలో కుళ్లిపోయిన గుడ్లు

గుత్తేదారు పాఠశాలలకు నాసిరకం గుడ్లు సరఫరా చేస్తున్నారని సబ్బవరం మండలంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు చెబుతున్నారు. అవి కూడా గోళీకాయ పరిమాణంలో ఉంటున్నాయని అంటున్నారు. చిన్న గుడ్లు ఇవ్వడం వల్ల ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నిస్తున్నారు. కోళ్ల ఫారాల్లో మేలి (పెద్ద)గుడ్లను బయట మార్కెట్‌లో అధిక ధరకు విక్రయించి, మిగిలిపోయిన నాసిరకం గుడ్లను పాఠశాలలకు సరఫరా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

కుళ్లినవి ఎన్నెన్నో...: చిన్న పరిమాణంలో ఉన్నా.. గుడ్లను తిందామనుకుంటే వాటిలో చాల వరకు కుళ్లిపోతున్నాయి. ఉడికిస్తే కుళ్లిన కంపు కొడుతుండటంతో విద్యార్థులు తినటంలేదు. వాటిని పెట్టడం వల్ల చిన్నారులకు జబ్బులు వస్తే తమకు అపవాదు వస్తుందని ఉపాధ్యాయులు భయపడిపోతున్నారు. ఇలా కుళ్లిన గుడ్లను ఏమి చేయాలో తెలియక సతమతమవుతున్నారు.



సబ్బవరం పాఠశాలలో..

అరకొరగా సరఫరా: సబ్బవరం మండలలో 51 పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలవుతోంది. వాటిలో ప్రాథమిక పాఠశాలలు 42, ప్రాథమికోన్నత పాఠశాలలు 3, హైస్కూళ్లు 6 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 3655 మంది విద్యార్థులు ఉన్నారు. ఒక్కో విద్యార్థికి వారానికి 3గుడ్ల చొప్పున వారానికి 10,945, నెలకు 43,860 సరఫరా చేయాల్సి ఉంది. గుత్తేదారుడు వాటిని సకాలంలో సరఫరా చేయడంలేదు. వాస్తవాని ఏ వారానికి సరిపడేలా గుడ్లు ఆ వారం అందజేయాలి. కాని అలా జరగడం లేదని ఉపాధ్యాయులు చెబుతున్నారు. కొన్ని పాఠశాలలకు సకాలంలో గుడ్లు అందడంలేదని వాపోతున్నారు. మరికొన్ని పాఠశాలలకు రెండు వారాలకు మాత్రమే ఇస్తున్నారని పేర్కొంటున్నారు.



చాలా వరకు కుళ్లిపోతున్నాయి..: కోడిగుడ్లలో నాణ్యత లేదు. చిన్న పరిమాణంలో ఉంటున్నాయి. విద్యార్థులకు వాటిని మొక్కుబడిగా ఇవ్వడమే తప్ప ఆశించిన ప్రయోజనం ఉండటం లేదు. వచ్చిన కోడిగుడ్లలో చాలా వరకు కుళ్లిపోతున్నాయి. వీటిని తింటే చిన్నారులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి గుడ్ల నాణ్యత పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.
–బి.సత్తిబాబు, ప్రధానోపాధ్యాయుడు, గుల్లేపల్లి పాఠశాల



మొదటి వారానికి గుడ్లు రాలేదు : మా పాఠశాలకు ఆగస్టు మొదటి వారానికి సంబంధించిన గుడ్లు రాలేదు. రెండో వారంలో 162, మూడో వారంలో 162 ఇచ్చారు. వీటిలో 6 గుడ్లు కుళ్లిపోయాయి. ఆన్‌లైన్‌లో నమోదైన విద్యార్థులకు మాత్రమే గుడ్లు ఇస్తున్నారు. దీంతో కొత్తగా చేరిన వారికి అందడం లేదు.
–సరోజకుమారి, ప్రధానోపాధ్యాయిని, సబ్బవరం పాఠశాల

షిప్‌యార్డు ఆర్డర్ల కోసం కృషి
ఎంపీ హరిబాబు

సింధియా, న్యూస్‌టుడే : హిందుస్థాన్ షిప్‌యార్డుకు కావాల్సిన ఆర్డర్ల కోసం కేంద్రస్థాయిలో విశ్వ ప్రయత్నాలు సాగుతున్నాయని విశాఖ పార్లమెంటు సభ్యులు కంభంపాటి హరిబాబు అన్నారు. శనివారం షిప్‌యార్డులో బయోమెట్రిక్ హాజరు యంత్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంస్థకు చెందిన సమస్యలపై ఇప్పటికే కేంద్ర శాస్త్ర సాంకేతిక సహాయమంత్రి సుజనాజచౌదరితో సంప్రదింపులు జరిపామని పేర్కొన్నారు. షిప్‌యార్డుకు అవసరమయ్యే ఆర్థిక పునర్వ్యవస్థీకరణ ప్యాకేజీ అంశాలను కేంద్ర రక్షణశాఖ, ఆర్థికశాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. విశాఖలోని ఏ పరిశ్రమలో లేనంత పరిశుభ్రత షిప్‌యార్డులో కనిపిస్తుందని కితాబిచ్చారు. కార్యక్రమంలో సంస్థ సీఎండీ రియర్ అడ్మిరల్ ఎల్వీ శరత్ బాబు, ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బయోమెట్రిక్ యంత్రాన్ని ఎంపీ హరిబాబుకి చూపిస్తున్న షిప్‌యార్డు సీఎండీ శరత్‌బాబు

తెదేపా కార్యాలయాన్ని సందర్శించిన కేంద్రమంత్రి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పందిమెట్ట ప్రాంతంలో నూతనంగా నిర్మించిన తెలుగు దేశంకార్యాలయాన్ని కేంద్రమంత్రి, పార్టీ సీనియర్ నేత వై.సుజనాచౌదరి సందర్శించారు. ఒక సదస్సులో పాల్గొనేందుకు శనివారం ఉదయం నగరానికి వచ్చిన ఆయన మధ్యాహ్నం పార్టీ కార్యాలయానికి వచ్చారు. అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాస్‌తో కలిసి వచ్చిన ఆయనకు పార్టీ కార్యాలయం వద్ద తెదేపా నగర అధ్యక్షుడు వాసుపల్లి గణేష్‌కుమార్ స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయంలోని అన్ని గదులను ఆయనకు చూపించారు. తొలిసారి పార్టీ కార్యాలయానికి వచ్చిన కేంద్రమంత్రికి శాలువా కప్పి వాసుపల్లి సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి నజీర్, ఇతర నాయకులు ఆళ్ల శ్రీనివాసరావు, సనపల పాండురంగారావు, జెర్రిపోతుల ప్రసాద్, బండారు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



కేంద్రమంత్రి సుజనచౌదరిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి, చిత్రంలో ఎంపీ అవంతి శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నజీర్

జాలిలేని మొగుడు...!

● గర్భంతో ఉన్న భార్యను తన్నిన భర్త
● మంగళగిరి బెటాలియన్‌లో హెచ్‌సీగా విధులు
● పెద్దల సమక్షంలోనే ఘటన

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శాంతిభద్రతలను పరిరక్షించే వ్యవస్థలో ఉద్యోగి అతను. ఎవరైనా ప్రజలపై దాడి చేస్తే కాపాడాల్సిన వ్యక్తే భార్య పట్ల అనుచితంగా ప్రవర్తించాడు. గర్భంతో ఉందనే జాలి కూడా లేకుండా బూటు కాలితో తన్ని తన శాడిజాన్ని అందరి ముందు బయట పెట్టాడు. బాధితురాలు, గ్రామీణ స్టేషన్ పోలీసుల కథనం ప్రకారం.. విశాఖపట్నం ఆశీలుమెట్ట ప్రాంతంలో సంపత్‌నగర్ కాలనీకి చెందిన జీవీఎంసీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పి. రామకృష్ణారావు, మాణిక్యం దంపతుల కుమార్తె సునీతకు, విజయనగరం బీసీ కాలనీకి చెందిన విశ్రాంత కానిస్టేబుల్ ఇప్పిలి అప్పారావు కుమారుడు వెంకటేష్‌కు గత ఫిబ్రవరిలో వివాహం జరిగింది. వెంకటేష్ ప్రస్తుతం గుంటూరు మంగళగిరి ఆరో ఏపీఎస్పీ బెటాలియన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. పెళ్లయి పదిరోజులు గడిచిన తర్వాత సునీత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల నుంచి గాని ఫోన్ వస్తే సహించేవాడు కాదు. ఈ విషయమై ఓసారి ప్రశ్నిస్తే అమ్మాయిని తీసుకెళ్లిపోండంటూ చెప్పడంతో తల్లిదండ్రులు మిన్నకుండిపోయారు.



కానిస్టేబుల్ వెంకటేష్



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సునీత

ఓ రోజు సునీత తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి తనను చిత్రహింసలకు గురి చేస్తున్నాడని రోదించడంతో వారు వచ్చి అడిగితే తల బిరుసు సమాధానం చెప్పడంతో విషయం పెళ్లి పెద్దల వద్దకు వెళ్లింది. వారు ఇరువర్గాలకు సర్ది చెప్పి రాజీ చేసి పంపించారు. కొద్దిరోజులు బాగానే ఉన్నారు. ఇంతలో సునీత గర్భం దాల్చింది. అయితే పిల్లలు వద్దని అబార్షన్ చేయించుకోవాలంటూ భార్యను వేధించేవాడు. ఇందుకు వెంకటేష్ కుటుంబ సభ్యుల సహకారం అందించేవారు. ఇంతలో ఆషాడం రావడంతో సునీత పుట్టింటికి వెళ్లింది. అతని వైఖరిలో మార్పు రాలేదని సునీత తల్లిదండ్రులు పెద్దలను ఆశ్రయించారు. శుక్రవారం ఇరు కుటుంబ సభ్యులతో బీసీ కాలనీలో పెద్దలు సమావేశమై మాట్లాడుతుండగా, వెంకటేష్ ఆగ్రహంతో సునీత కడుపుపై కాలితో తన్ని అడ్డుకున్న వారిపై సైతం దాడి చేశాడు. కింద పడిపోయిన సునీత విలవిల్లాడుతుండగా అక్కడున్న వారంతా కేంద్ర ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై బాధితురాలు తండ్రి రామకృష్ణారావు మాట్లాడుతూ ఇచ్చిన కట్నం విషయంలోనే పెళ్లి మండపంలో వాగ్వాదానికి దిగాడని, కట్నం సరిపోలేదని, తీసుకు రమ్మని వేధింపులకు గురి చేసేవాడని ఆరోపించారు. ఈ ఘటనపై గ్రామీణ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఖాతాదారుల ఆదరణతోనే ప్రగతి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ఖాతాదారుల ఆదరణతోనే బ్యాంకు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరుచూరు రఘునాథరావు అన్నారు. నగరంలోని ఓ హోటల్లో శనివారం జరిగిన బ్యాంకు మహాజన సభలో ఆయన ప్రసంగించారు. తొలుత బ్యాంకు ముఖ్య కార్య నిర్వహణాధికారి కె.శ్యామ్‌కిశోర్ మహాజన సభ 2016-17 చర్చనీయాంశాలను సభ్యులకు వివరించారు. బ్యాంకు 18వ పరిపాలన నివేదిక, ఆడిట్ రిపోర్టు, బడ్జెట్ మించి అదనపు వ్యయం తదితర అంశాలను తెలియజేశారు. అనంతరం ఛైర్మన్ పి.రఘునాథరావు మాట్లాడుతూ ఖాతాదారులకు బ్యాంకు అందిస్తోన్న సేవలను వివరించారు. విశాఖ కేంద్రంగా ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, విజయనగరం జిల్లాల్లో 22 శాఖలు నెలకొల్పామని, రానున్న కాలంలో శ్రీకాకుళం జిల్లాతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో శాఖలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అనంతరం విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బ్యాంకు సభ్యుల పిల్లలకు నగదు బహుమతులను అందజేశారు. వైస్ ఛైర్మన్ కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నగదు బహుమతిని అందజేస్తున్న ది కనక మహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ పి.రఘునాథరావు

మినీ థియేటర్ల నిర్మాణానికి ఆహ్వానం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశాఖపట్నం జిల్లాలో గల బస్‌స్టేషన్‌లలో మినీ థియేటర్‌ల(చిన్న సినిమా హాళ్లు) నిర్మాణానికి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు రీజనల్ మేనేజర్ సుధేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. చింతపల్లి, వి.మాడుగుల, ఎలమంచిలిలో ఆర్టీసీ స్థలాల్లో థియేటర్ల నిర్మాణానికి సంబంధించి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించినట్లు తెలిపారు. టెండరు దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకోవడానికి ఈనెల 21 ఆఖరు తేదీగా తెలిపారు. ఈనెల 22 మధ్యాహ్నం 2 గంటల వరకు దాఖలు చేయవచ్చని, టెండరు డాక్యుమెంట్ రుసుము రూ.11,500, ఈఎండీ రూ. 5 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 7337318403, 7337318405, 7337318402లను సంప్రదించాలాన్నారు.

సబ్బవరం భూములతో సమానంగా ఇరువాడ భూముల ధర
ఎన్‌హెచ్-16 భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సుబ్బరాజు హామీ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం భూములతో సమానంగా ఇరువాడ భూములకు ధర నిర్ణయిస్తామని ఎన్‌హెచ్-16 (అనకాపల్లి-ఆనందపురం) జాతీయ రహదారి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎ.సుబ్బరాజు రైతులకు హామీ ఇచ్చారు. సబ్బవరం మండలం ఇరువాడ గ్రామంలో భూముల సర్వే బృందాన్ని శుక్రవారం గ్రామస్థులు అడ్డుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సుబ్బరాజు ఇరువాడ రైతులతో సమావేశమయ్యారు. వారి డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు. సబ్బవరంలో ఎకరాకు ఎంత చెల్లిస్తే అంతే మొత్తం ఇరువాడ భూములకు వర్తించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మునగ, బొప్పాయి, సరుగుడు తోటలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించదన్నారు. ఇక్కడి రైతులు ఈ తోటల మీదే ఆధారపడి బతుకుతున్నందున వీటికీ పరిహారం చెల్లిస్తామన్నారు. రైతులు కోరిన విధంగా పొలాలకు వెళ్లేందుకు సేవా రహదారి, చెరువుకు వెళ్లడానికి ప్రత్యేక రహదారి ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. త్రీజీ నోటిఫికేషన్ జరగాలంటే క్షేత్రస్థాయి సర్వే ముఖ్యమన్నారు. రైతులు తాము కోల్పోతున్న భూముల వివరాలు, చెట్లు, మోటారు షెడ్లు, బావులు, బోర్లు వంటి అన్నింటినీ నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్బవరం తహసీల్దారు పి.రామారావు, ఇరువాడ సర్పంచి బలిరెడ్డి ఎర్రినాయుడు, బి.శ్రీను, బలిరెడ్డి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



ఇరువాడ రైతులతో మాట్లాడుతున్న ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సుబ్బరాజు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ

హాయ్! బుజ్జీ!!

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!


● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?
రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!
- పి.వి.రమణకుమార్, చిలకలూరి పేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...
చింటు: ఆ వంద నాదే...
బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...
చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!
- బి.రామారావు, నిజామాబాద్

అక్షరాలా బొమ్మ



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?
- వాడపర్తి, నవచరణ్ రాయుడు, గొల్లలవలస

ఏమిటిది?

ЯOOD

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!



పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!

దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో



■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుందిది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుందీ దేశం.

■ ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.

జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ఫ్ పర్వతాలపై ఉన్న పొగమంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.







విదేశం... విశేషం!



■ రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పేద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెసె టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.


■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ఫ్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.

మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?
- సీప పద్మనాభరావు, విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.
- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబ ర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగాలి స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ. 6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ. 8:00, 12:30, రా. 8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, 10:30, సా. 4:00, రా. 7:00)
- ★ డా.ఈటీవి - (ఉ. 9:30, 11:00, మ. 3:30, సా. 6:30)
- ★ మానస (ఉ. 10:00, మ. 12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ. 2:00)
- ★ ఆయుష్ (మ. 2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - అంతరంగం (రా. 9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (రా. 9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యా హ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నట సామ్రాట్ ఏఎన్నార్, కృష్ణ కుమారి నటించిన కమ నీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కీస్, ఉ.8.00: వంటచేయుతరమా - బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు - మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ - సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ - తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ - టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ - మ్యాకోరోని చీజ్ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ - ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

మా: **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని: **ఉదయం:** 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO: ఉదయం: 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్‌ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, మధ్యాహ్నం: 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, సాయంత్రం: 06-17 ది డార్క్‌నైట్, రాత్రి: 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

STAR MOVIES: ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, మధ్యాహ్నం: 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, సాయంత్రం:04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, రాత్రి: 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సీ జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

WB: ఉదయం: 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, మధ్యాహ్నం: 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, సాయంత్రం: 05-49 సీడన్ రెక్స్, రాత్రి: 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

StarGOLD: ఉదయం: 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, మధ్యాహ్నం: 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, రాత్రి: 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

నగరంలో ఈనాడు

- ★ ఉదయం 8.30 గంటలకు జగదాంబ హాలు వెనుక గల నండూరి ప్రసాదరావు భవన్‌లో గోరక్‌పూర్ ఘటనపై రౌండ్‌టేబుల్ సమావేశం
- ★ 9 గంటలకు సీతమ్మధార కృష్ణ మందిరంలో జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో యోగా పోటీలు
- ★ ఎంవీపీకాలనీ టీటీడీ కల్యాణ మండపంలో టీటీడీ శ్రవణం సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వినికిడి లోపాల నిర్ధారణ శిబిరం.
- ★ జగదాంబ ఎల్లమ్మతోట కృష్ణా టవర్స్ వద్ద పార్థు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వినాయక విగ్రహాల పంపిణీ
- ★ 9.30 గంటలకు ఎన్ఎస్‌టీఎల్ మానసి ఏసీ ఆడిటోరియంలో డిఫెన్స్ కోఆర్డినేషన్ సదస్సు
- ★ జీవీఎంసీ గాంధీవిగ్రహం వద్ద భారత నాస్తిక సమాజం ఆధ్వర్యంలో మూఢనమ్మకాల నిర్మూలనపై అవగాహన
- ★ 10 గంటలకు ప్రేమ సమాజంలో ఏపీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సమావేశం
- ★ ఏయూ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో వ్యవసాయం, గ్రామీణభారతం సవాళ్లు పరిష్కారంపై సదస్సు
- ★ సిరిపురం బిల్డర్స్ అసోసియేషన్‌లో మానవహక్కుల వేదిక ఆధ్వర్యంలో వాకపల్లి సంఘటనపై సభ
- ★ 11.30 గంటలకు హోటల్ దసపల్లాలో న్యూరాలజీ సదస్సు
- ★ మధ్యాహ్నం 3 గంటలకు ఆర్టీసీ ఆర్.ఎం కార్యాలయం వద్ద ఆర్టీసీ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం
- ★ సాయంత్రం 4 గంటలకు జీవీఎంసీ గాంధీవిగ్రహం వద్ద అగ్రిగోల్డ్ బాధితుల బహిరంగ సభ
- ★ 5 గంటలకు జ్ఞానాపురం లారీ స్టాండు వద్ద పీఎం భార్గవ సంస్మరణ సభ
- ★ 6 గంటలకు సాగర్‌నగర్ ఇస్కాన్‌లో శ్రీకృష్ణలీలలు ఆధ్యాత్మిక ప్రసంగం
- ★ చిత్రాలయా మాల్‌లో రేడియోసిటీ సూపర్‌సింగర్ ఎంపికలు
- ★ బీచ్‌రోడ్డు అన్నమయ్య మండపం వద్ద గురుపూజోత్సవం
- ★ బీచ్‌రోడ్డు రాజీవ్ స్మృతిభవన్‌లో మహాయానందీచే సంగీత కచేరి
- ★ 6.15 గంటలకు ప్రేమసమాజంలో నిలువవే వాలుకనులదాన సంగీత విభావిరి

తెరపై ఈనాడు

ఆనందో బ్రహ్మ: శారద, విమాక్స్-2, శ్రీకన్య, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-2
ప్రతిక్షణం: శ్రీవెంకటేశ్వర, పరమేశ్వరి పిక్చర్ పేలస్
ANNABELLE: CREATION: రమాదేవి, మెలోడి
నేనే రాజు నేనే మంత్రి: శ్రీరామ, జోతి, ఊర్వశి (10.30, 5.55), విమాక్స్-3 ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 (6.50, 9.50) ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3 (11.00, 2.15)
జయ జానకి నాయక: శరత్, కామేశ్వరి (11.00, 2.30), విమాక్స్-1, శ్రీలక్ష్మినరసింహ స్క్రీన్-1
లై: వెంకటేశ్వర, సంగం, కామేశ్వరి (6.15, 9.45); ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3 (6.30, 9.45) లీలామహల్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2,
ఫిదా : జగదాంబ, కిన్నెర, ఊర్వశి (1.45, 8.45)
గుంటూరోడు: శ్రీకాంతి
నిన్నుకోరి : గోకుల్

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 90; డ్రెస్డ్: 150; స్కిన్‌లెస్: 160.
వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 79; లైవ్: 93; డ్రెస్డ్: 137; స్కిన్‌లెస్: 153.
(కిలోకి - రూపాయలలో)

అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో కాపు/తెలగ అవివాహితులైన యువతీ యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలను చూసుకోవటం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తి గల యువతీ యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవటంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవటం కోసం ఈ రోజు ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఈ చిరునామాలో సంప్రదించవచ్చు. ఈనాడు కార్యాలయం, రత్నమాల రెసిడెన్సీ, 3వ అంతస్తు, మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా, అక్కయ్యపాలెం, విశాఖపట్నం ఫోన్ నెంబర్ 8008550215, 8008523939. వరుడు లేక వధువులకు సంబంధించిన కార్డు సైజ్ ఫొటో మరియు ఐడి ప్రూఫ్ (ఆధార్ / ఓటర్ కార్డ్/ డ్రైవింగ్ లైసెన్స్) తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

సింహాద్రి ఎన్టీపీసీ నాలుగో యూనిట్‌లో విద్యుదుత్పత్తి పునఃప్రారంభం

పరవాడ, న్యూస్‌టుడే: సింహాద్రి ఎన్టీపీసీ నాలుగో యూనిట్‌లో శనివారం ఉదయం విద్యుదుత్పత్తిని పునఃప్రారంభించారు. 500 మెగావాట్ల సామర్థ్యం గల ఈ యూనిట్‌లోని మెకానికల్ విభాగంలో సాంకేతిక లోపం తలెత్తడంతో శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో సంస్థ అధికారులు ఉత్పత్తిని నిలిపేసిన సంగతి తెలిసిందే. అధికారులు, ఉద్యోగులు, కార్మికులు శ్రమించి శనివారం ఉదయం 5 గంటలకల్లా మరమ్మతు పనులు పూర్తి చేశారు. అనంతరం యూనిట్‌ను లైటప్ చేసి ఉత్పత్తిని పునః ప్రారంభించగా 10గంటలకల్లా పూర్తిస్థాయి ఉత్పత్తికి చేరుకుంది. ప్రస్తుతం 1, 2, 3, 4 యూనిట్లలో విద్యుదుత్పత్తి యథావిధిగా కొనసాగుతోంది.

నూతన నియామకం


వియ్యపు సన్యాసిరావు

సింధియా, న్యూస్‌టుడే: విశాఖ అర్బన్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘ అధ్యక్షునిగా వియ్యపు సన్యాసిరావు నియమితులయ్యారు. శనివారం సీమాంధ్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం నుంచి ఉత్తర్వులు అందాయని ఆయన తెలిపారు. త్వరలోనే జిల్లాస్థాయిలో బీసీ సంక్షేమ సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించనున్నామని వెల్లడించారు.

దరఖాస్తుల స్వీకరణకు గడువు పెంపు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం వర్సిటీ స్కూల్ ఆఫ్ నర్సింగ్ ద్వారా బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో 2017-18 విద్యా సంవత్సరంలో చేరడానికి దరఖాస్తు గడువు ఈనెల 27 వరకు పొడిగించినట్లు ప్రవేశాల విభాగం సంచాలకుడు కె.నరేంద్ర శనివారం తెలిపారు. వివరాలకు గీతం వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జీఐటీఏఎమ్.ఈడీయూతో పాటు ఫోన్‌నెంబర్లు 0891- 2727236 2866555, 9703430511ల్లో సంప్రదించాలని సూచించారు.

గీతంకు భారీ పరిశోధన ప్రాజెక్టు మంజూరు: రొమ్ము క్యాన్సర్‌పై పరిశోధనలు చేపట్టడానికి భారత ప్రభుత్వ శాస్త్రసాంకేతిక విభాగం గీతం వర్సిటీకి భారీ పరిశోధనా ప్రాజెక్టు మంజూరు చేసిందని గీతం యూజీసీ వ్యవహారాల విభాగం సంచాలకుడు డాక్టర్ సీహెచ్.రామకృష్ణ శనివారం తెలిపారు. ప్రొఫెసర్ డాక్టర్ మళ్ల రామారావు నేతృత్వంలో ఈ పరిశోధనలు జరగనున్నాయన్నారు. సంబంధిత పరిశోధన ప్రాజెక్టులను రామకృష్ణ శనివారం జరిగిన కార్యక్రమంలో రామారావుకు అందజేశారు.

తిరుమలదర్శిని

వసతి: రూ.500: అక్టోబరు 10 నుంచి డిసెంబరు 18 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), **రూ.100:** అక్టోబరు 10 నుంచి డిసెంబరు 18 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), **రూ.50:** ఖాళీలు లేవు, శ్రీనివాసం **(రూ.200):** అక్టోబరు 10 నుంచి డిసెంబరు 18 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), **దర్శనం: రూ.50:** ఖాళీలు లేవు, **రూ. 300 (శీఘ్రదర్శనం):** ఆగస్టు 28 నుంచి నవంబరు 30 వరకు (సెప్టెంబరు 2, 5, 19, 23, 27, 29, 30, అక్టోబరు 1, 6, 7,8, 13, 14న తప్ప) ఖాళీలున్నాయి.

నోట్: దర్శన, వసతి వివరాలు : ఆగస్టు 22 నుంచి డిసెంబరు 18 వరకు గల సమాచారం మాత్రమే

కల్యాణ మండపం: తితిదే కల్యాణ మండపం ఆగస్టు 30 వరకు ఖాళీలున్నాయి.

ప్రతీ మంగళవారం సెలవు

ఫోన్ నంబర్: తి.తి.దే. కల్యాణ మండపం: 2550265 వెబ్‌సైట్: ttdsevaonline.com

21 నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఈ నెల 21 నుంచి మూడు రోజుల పాటు 'నేషనల్ ఎచీవ్‌మెంట్స్ సర్వే' అనే అంశంపై స్కూల్ కాంప్లెక్స్‌లో ఆన్‌లైన్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా విద్యావిషయ పర్యవేక్షణాధికారి పి.ఎస్.ఎన్‌మూర్తి తెలిపారు. తెలుగు, గణితం, ఆంగ్లం, పరిసరాల విజ్ఞానంపై ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న గణితం, గ్రేడ్-2 తెలుగు, జీవశాస్త్రం, భౌతిక శాస్త్రం, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులకు 23వ తేదీన శిక్షణ ఉంటుందన్నారు.

శ్రద్ధాంజలి

కీ॥శే॥ టేకేటి నర్సింగరావు గారు
జననం : 19-01-1956
మరణం : 10-08-2017
మా అందరి ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీ ఆకస్మిక మరణం మాకు తీరని లోటు మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...
కుమారులు - కోడళ్ళు
విజయభాస్కర్ - నవ్య
మురళీధర్ - శైలజ
గణేష్ -
మనుమలు: సాయిశ్రేష్ & దేవాన్ష మరియు కుటుంబసభ్యులు
పెద్దకర్మ : తేది. 20-08-2017 (ఆదివారం), దొండపర్తిలో గల మా స్వగృహమునందు జరుగును.

చిత్రాలు మాట్లాడుతాయ్



గుడ్డు నుంచి బయటకు వస్తున్న మొసలి పిల్ల

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఇందిరాగాంధీ జంతుప్రదర్శనశాలలో శనివారం ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది. జూలో అటవీశాఖ సెక్షన్ అధికారి బూసాల వెంకటరమణకు ఫొటోగ్రఫీ అంటే ఆసక్తి. జూ పార్కులో అనేక ఫొటోలను తీశారు. వన్యప్రాణులకు సంబంధించిన ఛాయాచిత్రాల ద్వారా పర్యావరణ రక్షణపై ప్రజల్లో అవగాహన కలిగించవచ్చంటారు. క్యూరేటర్ విజయకుమార్ ప్రత్యేక ఆసక్తితో రమణ తీసిన ఫొటోలను ప్రదర్శనగా ఉంచారు. వాటిలోని కొన్ని చిత్రాలివి.

– న్యూస్‌టుడే, ఆరిలోవ

క్లిక్ టుడే




బి. వెంకటరమణ



చెట్టు చాటున మాటేసిన పులి



ఆడ పక్షిని ఆకర్షించడానికి పురివిప్పి నాట్యం చేస్తున్న మగ నెమలి



మకరందం తాగుతున్న సీతాకోకచిలుక



ఆహారం కోసం అరుపులు చాస్తున్న కొంగ కూనలు

విద్యతోనే గొప్ప విజయాలు సాధ్యం

తరగతి గదుల్లో బోధనా పద్ధతులు మారాలి ✦ కేంద్రమంత్రి సుజనా చౌదరి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: గొప్పగొప్ప విజయాలన్నీ నిర్మాణాత్మక విద్య ద్వారానే సాధ్యమవుతాయని కేంద్ర శాస్త్ర సాంకేతిక, భూవిజ్ఞాన శాఖ మంత్రి సుజనా చౌదరి తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో గర్ల్స్ ఇన్‌టెక్ ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఏపీఎస్‌సీహెచ్‌ఈ), ఏపీ యువజన సర్వీసులు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'స్మార్ట్‌సిటీలో మహిళా హ్యాక్‌థాన్' అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్రమంత్రి సుజనా చౌదరి, ఎంపీలు హరిబాబు, అవంతి శ్రీనివాస్‌రావు, ఎమ్మెల్యే గణేష్‌కుమార్ తదితరులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొన్ని కార్పొరేట్ కళాశాలల్లో బట్టీ విధానాన్ని బలంగా అమలు చేస్తున్నారన్నారు. ర్యాంకులే ప్రాతిపదికగా సాగే ఈ విద్యా విధానం మారాలన్నారు. ఈ విధానంలో బాలికలు క్లాస్‌రూంలలో టాపర్లుగా నిలుస్తున్నారని, కానీ లోకజ్ఞానం, ప్రాక్టికల్స్, మౌఖిక పరీక్షల్లో వెనుకబడిపోతున్నారన్నారు. గత ఏడాది ఐఐటీలో బాలికలు కేవలం 8 శాతం, ఎన్‌ఐటీలో 13 శాతం మాత్రమే చేరారన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు బాలికలకు ఉన్నత విద్య అందించడానికి బయటకు పంపేందుకు సుముఖత చూపడం లేదన్నారు. ఇలాంటి ధోరణి మారాలన్నారు. ఎంపీ హరిబాబు మాట్లాడుతూ మహిళలు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు. ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళ తన శక్తి ఏమిటో తెలుసుకోగలగాలన్నారు. ఏఐసీటీఈ డైరెక్టర్ మన్‌ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమన్నారు. గర్ల్స్ ఇన్‌టెక్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ శ్రీదివ్య మాట్లాడుతూ స్మార్ట్‌సిటీ కోసం సహకార పరిపాలన, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, పర్యావరణ అనుకూల పరిష్కారాలు, మహిళా సాధికారిత తదితర అంశాలపై హాక్‌థాన్ దృష్టి సారిస్తుందన్నారు. యువజన సర్వీసుల శాఖ కమిషనర్ కోమల్ కిషోర్, అమెరికా కాన్సులేట్ పీఏవో గాబ్రియల్ ఆలివర్, యుఎస్‌టీడీఏ ప్రతినిధి మెహర్నాజ్ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.



స్మార్ట్‌సిటీ మహిళా హ్యాకథాన్ సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి సుజనాచౌదరి, అమెరికా కాన్సులేట్ పీపీఏ గాబ్రియల్ ఓలీవర్, ఏఐసీటీఈ డైరెక్టర్ మన్‌ప్రీత్‌సింగ్ తదితరులు

ఎట్టకేలకు చెత్త తరలించారు

'ఈనాడు' కథనానికి స్పందన

కార్పొరేషన్, న్యూస్‌టుడే: విశాఖ నగరంలో పేరుకుపోయిన టన్నుల కొద్దీ చెత్తను సేకరించి కాపులుప్పాడ డంపింగ్‌యార్డుకు తరలించారు. కమిషనర్ హరినారాయణన్, అదనపు కమిషనర్ జీవీవీఎస్ మూర్తి ఆదేశాల మేరకు శనివారం మొత్తం చెత్తనంతటినీ తరలించారు. వరుసగా నాలుగు రోజులు సెలవులు రావడంతో నగరంలో పేరుకుపోయిన చెత్తపై శనివారం 'ఈనాడు'లో 'నగరం కంపు కొడుతోంది' శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ఉదయం నుంచి చెత్త తరలింపుపైనే దృష్టి కేంద్రీకరించారు. నగరంలో ఉన్న 472 డంపర్‌బిన్నులను సాయంత్రం 4 గంటలకల్లా పూర్తిగా ఖాళీ చేశారు. జోన్-3 పరిధిలో చెత్త తరలింపు ప్రక్రియ పూర్తి చేశామని, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా బోర్డులు ఏర్పాటు చేస్తామని, అవసరమైన చోట్ల డంపర్ బిన్నులు ఏర్పాటు చేస్తామని సహాయ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ తెలిపారు. శనివారం సాయంత్రానికి పూర్తిగా చెత్త తరలించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

పక్కా ప్రణాళికతో సింహగిరి అభివృద్ధి

దశలవారీగా వంద కల్యాణ మండపాలు



ఆశీర్వచనం స్వీకరిస్తున్న అశోక్ గజపతిరాజు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం క్షేత్రాన్ని పక్కా ప్రణాళికతో దశలవారీగా అభివృద్ధి చేస్తామని దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోకగజపతిరాజు అన్నారు. శనివారం ఆయన అప్పన్న ఆలయ పాకశాలను ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సింహగిరిపై భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రెండుమూడేళ్లలో 300 గదులు, వంద కల్యాణ మండపాలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. పెరుగుతున్న భక్తులను దృష్టిలో పెట్టుకుని కొండమెట్ల మార్గాన్ని విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ అనుమతించారన్నారు. వచ్చే గిరిప్రదక్షిణ ఉత్సవం నాటికి ప్రస్తుతం ఉన్న మెట్ల మార్గాన్ని మరో 25 అడుగుల వెడల్పుతో అందంగా తయారు చేయాలన్నది లక్ష్యమన్నారు. నూతనంగా నిర్మించిన పాకశాల ఒకభాగంలో స్వామివారి ఆభరణాల ప్రదర్శనశాలగా మార్చాలన్న ఆలోచన మంచిదన్నారు. భక్తులు దానమిచ్చిన ఆభరణాలు భక్తులు తిలకించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. దాతల సహకారంతో కాటేజీల నిర్మాణాలు చేపట్టేటపుడు దేవస్థానానికి ఆదాయం వచ్చే విధంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఆయన అప్పన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బేడ మండపంలో పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఈవో రామచంద్రమోహన్ స్వామి ప్రసాదం అందజేశారు.

వ్యవసాయరంగం సవాళ్లను ఎదుర్కొంటోంది: కమిషన్ ఛైర్మన్ రాధాకృష్ణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటోంది. ఈ తరుణంలోనే రాధాకృష్ణ కమిషన్ పలు సూచనలు, సిఫార్సులతో కూడిన నివేదికను ప్రభుత్వానికి అందించింది. ఈ నివేదికను ఆంధ్రప్రదేశ్ 'సమ్మిళిత, సుస్థిర వ్యవసాయాభివృద్ధి' పేరుతో పుస్తక రూపంలో ముద్రించి విశాఖలో శనివారం విడుదల చేశారు. నివేదిక పుస్తకాన్ని కమిషన్ ఛైర్మన్ ఆచార్య రొక్కం రాధాకృష్ణ, ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు, కమిషన్ సభ్యులు ఏయూలోని ప్లాటినం జూబ్లీ హాలులో విడుదల చేశారు. కమిషన్ నివేదిక, కమిషన్ చేసిన సిఫారసులు, చేసిన అధ్యయనం తదితర వివరాలను కమిషన్ సభ్యులు ఆచార్య ఎస్.గాలబ్ వివరించారు.

★ రాధాకృష్ణ కమిషన్‌లో 10 ఉప కమిటీలను ఏర్పాటు చేశారు.

★ వ్యవసాయం, రైతుల సంక్షేమం, పశుపోషణ, చేపల పెంపకం, వర్షాధార సేద్యం, గిరిజనుల వ్యవసాయం, వ్యవసాయ పరపతి, కౌలు పద్ధతులు, కౌలు రైతుల పరపతి, వ్యవసాయ మార్కెట్‌లలో సంస్కరణలు, జలవనరులు, వాతావరణంలో మార్పులు, వ్యవసాయ రంగ అభివృద్ధి సంస్థలు తదితరాలపై అధ్యయనం, అధ్యయన సిఫార్సులను కమిషన్ బహిర్గతం చేసింది.

★ కమిటీ రాష్ట్రంలోని రైతులు, వ్యవసాయ అధికారులు, అనుబంధ రంగాలు, వ్యవసాయ సంస్థలతో పాటు ఇతర రాష్ట్రాల్లో రైతుల ఆదరణ పొందిన పథకాలు, విధానాలను అధ్యయనం చేసింది.

★ ఆంధ్రప్రదేశ్‌లో 13 జిల్లాలు ఉంటే వాటిలో ఏడు జిల్లాలు వర్షాధారమైనవేనని రాధాకృష్ణ కమిషన్ పేర్కొంది. ఇందులో అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు, ప్రకాశం, విశాఖ, విజయనగరం జిల్లాలు ఉన్నాయి.

★ రాష్ట్రంలోని 664 మండలాల్లో 105 మండలాల్లో భూగర్భ జల వనరులు పరిస్థితి బాగోలేదని తెలిపింది.

★ ఏఎంసీలలో రాజకీయ జోక్యం అధికంగా ఉంటోంది. వీటిని పునర్విభజన చేయాలని కమిటీ సూచించింది. మహారాష్ట్ర ప్రభుత్వం ఏఎంసిలను నిర్వహిస్తున్న తీరుగా ఏపీ నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు.

★ వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలైన పశుపోషణ, చేపలు, కోళ్ల పెంపకం, ఆక్వా వంటి వాటి ద్వారా మంచి ఆదాయం పొందవచ్చునని తెలిపింది.



పుస్తకావిష్కరణలో వీసీ నాగేశ్వరరావు, రాధాకృష్ణ తదితరులు



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT